# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 264 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | శనివారం 24 జనవరి 2026 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 264 24-01-2026 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-



నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా సచివాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, మంత్రులు.

# మధురాంతకంలో మోదీ భారీ సభ..

## తమిళనాడు ఎన్డీయేతోనే ఉందన్న ప్రధాని

- తమిళనాడులో ఎన్డీయే ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన మోదీ
- అవినీతి డీఎంకే ప్రభుత్వానికి వీడ్కోలు పలకాలని పిలుపు
- మధురాంతకంలో ఎన్డీయే కూటమి భారీ బహిరంగ సభ
- హాజరుకానున్న అన్నాడీఎంకే, పీఎంకే, ఇతర మిత్రపక్షాల నేతలు



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, ప్రధాని నరేంద్ర మోదీ ఎన్డీయే కూటమి ప్రచారానికి ఈరోజు శ్రీకారం చుట్టారు. మధురాంతకంలో జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొనడానికి ముందు, అవినీతి డీఎంకే ప్రభుత్వానికి వీడ్కోలు పలికే సమయం ఆసన్నమైందని ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పిలుపునిచ్చారు. తమిళనాడు ప్రజలు ఎన్డీయేతోనే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. చెన్నై-తిండివనం హైవేపై ఉన్న మధురాంతకంలో ఈరోజు మధ్యాహ్నం జరగనున్న ఈ సభతో ఎన్డీయే తన ఎన్నికల సమరాన్ని అధికారికంగా ప్రారంభించనుంది. ఈ కార్యక్రమానికి ఎన్డీయేలోని కీలక భాగస్వామ్య పక్షాలైన అన్నాడీఎంకే, బీజేపీ, పీఎంకే, టీఎంసీ, ఏఎంఎంకే నేతలు హాజరుకానున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తారని అంచనా వేస్తున్నారు. ప్రజా వ్యతిరేక డీఎంకే ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా ప్రధాని మోదీ ఈ సభలో పాల్గొంటున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ ఇప్పటికే తెలిపారు. ఎన్డీయే సుపరిపాలన, ప్రాంతీయ ఆకాంక్షలకు ఇస్తున్న ప్రాధాన్యత ప్రజలను ఆకట్టుకుంటున్నాయని ప్రధాని తన పోస్టులో పేర్కొన్నారు. ఈ సభ ద్వారా కూటమి శ్రేణుల్లో ఉత్సాహం నింపడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేయాలని ఎన్డీయే భావిస్తోంది.

# ఎంఎస్ఈలకు విరివిగా రుణాలు

- బడుగుల అభ్యున్నతికి బ్యాంకర్లు చేయూత ఇవ్వాలి
- రాష్ట్రంలో రూ.2 లక్షల కోట్ల రుణాల రీ-షెడ్యూల్
- 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయటమే లక్ష్యం
- 233, 234వ ఎస్ఎల్బీసీ సమావేశంలో సీఎం చంద్రబాబు



అమరావతి జనవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

లిఅమరావతి, జనవరి 23:లి రాష్ట్రంలోని అన్ని రంగాలు అభివృద్ధి బాట పట్టాలంటే ఎంఎస?ంఈ లను ఎక్కువగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు చేయూత ఇవ్వాలని సీఎం బ్యాంకర్లకు సూచించారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలంటే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన ఎంఎస్ఈ లు



ఎదిగేలా...మరింత ప్రోత్సాహం ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో 233, 234వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగింది. దావోస్ పర్యటన ముగించుకుని ముఖ్యమంత్రి శుక్రవారమే ఏపీకి వచ్చారు. వచ్చీ రావడంతోనే ఆయన నేరుగా ఎస?ల్బీసీ సమావేశానికి హాజరయ్యారు. 2025-26 వార్షిక రుణ ప్రణాళిక అమలుపై సమీక్షించారు.



అలాగే ఎంఎస?ంఈలు, వ్యవసాయ రుణాల అమలుపై సమీక్షించారు. వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు వ్యవసాయం, అనుబంధ రంగాలకు

- తరువాయి 2లో..

# 2027 గోదావరి పుష్కరాలు..

# ఇప్పటి నుంచే సిద్ధమవ్వండి...

వివరాలు 2లో..



## రాజధాని రైతులకు ఇ-లాటరీ ద్వారా

# 115 ప్లాట్ల కేటాయింపు

- నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా ప్లాట్లను కేటాయించిన అధికారులులి
- రోడ్లు శూల లేని,ల్యాండ్ అక్విజిషన్‌స్థలంలో లేని ప్లాట్లు మాత్రమే కేటాయిస్తున్నాంలి
- పల్లపు ప్రాంతాలు,సమాధుల సమీపంలో ప్లాట్లు కేటాయిస్తున్నారనేది కొంతమంది అపోహమాత్రమే
- దక్షిణ ముఖంగా వచ్చిన ప్లాట్లను మొదటి నుంచీ రోడ్డు శూల ప్లాటుగా పరిగణించలేదు
- రిటర్నబుల్ ప్లాట్ లేఅవుట్ రూల్స్ ప్రకారమే.. మొత్తం ప్రక్రియ జరిగింది : ఏపీ ఆర్డీఏ



అమరావతి జనవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు ఇ-లాటరీ ద్వారా ప్లాట్ల కేటాయింపు జరిగింది .రాయపూడిలోని

- తరువాయి 2లో..

## నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చిన తర్వాతే..

# వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తాం ..

## మంత్రి నిమ్మల.రామానాయుడు

డోర్నాల (ప్రకాశం).జనవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శుక్రవారం వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్, ఫీడర్? కెనాల్? పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ఫీడర్? కెనాల్? వెంట నడుచుకుంటూ లైనింగ్?, రిటైనింగ్? వాల్? పనులను పరిశీలించారు. అనంతరం మీడియాతో నిమ్మల.రామానాయుడు మాట్లాడుతూా. వారం రోజులలో సిఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు పనులను స్వయంగా పర్యవేక్షించి, సమీక్ష చేపడతారు అని వెల్లడించారు. రూ.456 కోట్లతో చేపట్టిన ఫీడర్? కెనాల్? లైనింగ్?, 5.3 కి.మీ రిటైనింగ్? వాల్? కాంక్రీట్? పనులకు చంద్రబాబు భూమి పూజ చేస్తారని తెలిపారు. ఈ ఏడాది సీజన్? మొదలయ్యేలోగా నల్లమల సాగర్ రిజర్వాయర్ నింపే లక్ష్యంతో పనులు

- తరువాయి 2లో..

# 15 నెలలు 12 రాష్ట్రాల్లో దర్యాప్తు

## కల్తీ నెయ్యి కేసులో ముగిసిన సిట్ విచారణ

- నెల్లూరు ఏసీబీ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన అధికారులు
- ఏపీ సహా 12 రాష్ట్రాలకు చెందిన సంస్థలు, వ్యక్తుల పాత్ర ఉన్నట్లు వెల్లడి

తిరుమల, జనవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

సంచలనం సృష్టించిన తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్? చేపట్టిన విచారణ ముగిసింది. సుప్రీం కోర్టు ఆదేశాలతో ఏర్పాటైన సిట్? టిటిడి నుంచి నెయ్యి సరఫరాదారులతో పాటుగా అనేక మందిని ప్రశ్నించింది. మరి కొందరిని అరెస్ట్? చేసి కోర్టులో ప్రవేశ పెట్టింది. కాగా, సిట్? విచారణ పూర్తయి ఛార్జ్? షీట్? దాఖలు చేయడానికి సిద్ధమైంది.

**15 నెలలుగా.. 12 రాష్ట్రాల్లో విచారణ..**

గత 15 నెలలుగా 12 రాష్ట్రాల్లో టిటిడి లడ్డూ కల్తీ నెయ్యి కేసు విచారణ సాగింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం సిబిఐ నేతృత్వంలో ఐదుగురు సభ్యుల ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ముందుగా తమిళనాడులోనే కేసు మూలాలు ఉన్నాయని దర్యాప్తు బృందాలు భావించాయి.



ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన భోలేబాబా ఆర్గానిక్? డైరీ డైరెక్టర్లు పొమిల్ జైన్, విపిన్ జైన్‌లను విచారించారు. వారినే కల్తీ నెయ్యి కేసులో కీలక సూత్రధారులుగా

- తరువాయి 2లో..

# కూటమిని కూల్చలేరు

## టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లాశ్రీనివాసరావు

అమరావతి జనవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



ప్రజలు ఏర్పాటు చేసిన తమ కూటమిని కూల్చడం ఎవరితరం కాదని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంత్రి నారా లోకేష్? జన్మదినం సందర్భంగా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్?ను శు క్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.కూటమిని విడగొడితే గెలుస్తామనుకోవడం భ్రమ అని చెప్పారు. అభివృద్ధిని కాంక్షించే ప్రజలే కూటమిని గెలిపించారని, కుయుక్తులతో దీనిని విడదీయలేరని తెలిపారు.మరో 15ఏళ్ల పాటు కూటమి పటిష్టంగా ఉంటుంద చెప్పారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్?గా మార్చడమే తమ లక్ష్యమన్నారు. ప్రజలిచ్చిన తీర్పును మాజీముఖ్యమంత్రి వైఎస్? జగన్?మోహన్? రెడ్డి గౌరవించి అసెంబ్లీకి రావాలని కోరారు. అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేల విషయంలో శాసనసభ స్పీకర్? తగిన నిర్ణయం

- తరువాయి 2లో..



# గణతంత్ర వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నారాయణ

తుళ్లూరు, జనవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఈనెల 26న రాజధాని అమరావతిలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ శుక్రవారం ఏర్పాట్లను పరిశీలించారు.సీడ్ యాక్సిస్ రోడ్డు సమీపంలో మంత్రుల బంగ్లాల ఎదురుగా వేడుకలు జరనున్నాయని, 22 ఎక?రాల్లో పెరేడ్ గ్రౌండ్, వీవీఐపీ, వీఐపీ పార్కింగ్ కు 15 ఎక?రాలు,ప?బ్లిక్ పార్కింగ్ కు 25 ఎక?రాలు కేటాయించినట్లు మంత్రి చెప్పారు.అమ?రావ?తి రైతుల?కు ప్ర?త్యేకంగా వీఐపీ గ్యాల?రీ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. వేడుక?ల?కు హాజ?రుకావలసిందిగా అధికారులు రైతుల?కు ఆహ్వాన?ప?త్రిక?లు పంపడం జరుగుతుందన్నారు. వేడుకలకు మొత్తం 13 వేల మంది హాజరవుతారని భావిస్తున్నామని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. వేడుక?ల?కు హాజ?ర?య్యే వీఐపీలు, ప్ర?జ?ల?కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త?గిన ఏర్పాట్లు చేయాల?ని అధికారుల?ను మంత్రి ఆదేశించారు.

# మంత్రి లోకేష్‌కు డిప్యూటి సిఎం పవన్ శుభాకాంక్షలు

అమరావతి జనవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



ఆంధ్రప్రదేశ్? రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి లోకేష్? పుట్టినరోజును పురస్కరించుకుని ఉప ముఖ్యమంత్రి పవన్? కల్యాణ్? ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర విద్యా వ్యవస్థలో లోకేష్? తీసుకువస్తున్న వినూత్న మార్పులు భావి తరాలకు ఎంతో ప్రయోజనకరంగా మారుతాయని పవన్? పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతోపాటు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సుహృద్భావ

- తరువాయి 2లో..

# నేటి నుండి విశాఖ ఉత్సవ్

- ఫిబ్రవరి 1 వరకు కొనసాగనున్న సంబురం
- ఉత్తరాంధ్ర బ్రాండ్ ఇమేజ్ ను పెంచేలా బిగ్గెస్ట్ బీచ్ ఫెస్టివల్ కు కూటమి ప్రభుత్వం శ్రీకారం
- విశాఖ ఉత్సవ్ ప్రజల పండుగ, మన సంస్కృతికి అద్దం పట్టే వేదిక అని తెలిపిన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

విశాఖపట్నం, జనవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఎప్పుడెప్పుడా అని ఎదురురచూస్తున్న విశాఖ ఉత్సవ్ కు సర్వత్రా రంగం సిద్ధమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దీర్ఘకాలిక అభివృద్ధి దార్శనికతకు అనుగుణంగా, రాష్ట్ర నాయకత్వ చురుకైన సహకారంతో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ "విశాఖ ఉత్సవం"ను నేడు ప్రారంభించనుంది. "సీ టు స్కై" (Sea to Sky) అనే వినూత్న కాన్సెప్ట్?తో



రూపొందించబడిన ఈ ఉత్సవం, భారతదేశంలోనే అతిపెద్ద బీచ్ మరియు తీరప్రాంత పండుగగా పర్యాటక రంగంలో

- తరువాయి 2లో..

## 2027 గోదావరి పుష్కరాలు..

# ఇప్పటి నుంచే సిద్ధమవ్వండి...

- 2027 గోదావరి పుష్కరాలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- దాదాపు 10 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వ అంచనా
- పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- కొత్తగా 139 ఘాట్లు నిర్మించాలని ప్రణాళిక రూపకల్పన
- ఆరు జిల్లాల్లో ఘనంగా పుష్కరాల నిర్వహణకు ఏర్పాట్లు



రాజమహేంద్రవరం, తెలుగురాష్ట్రం (ప్రతినిధి): 2027లో జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. దేశ, విదేశాల నుంచి సుమారు 10 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్న నేపథ్యంలో, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు 12 రోజుల పాటు ఈ పుష్కరాలు జరగనున్నాయి. గోదావరి నది ప్రవహించే పోలవరం, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. భక్తుల సౌకర్యార్థం ప్రస్తుతం ఉన్న 234 ఘాట్లతో పాటు కొత్తగా మరో 139 ఘాట్లను నిర్మించాలని నిర్ణయించారు. దీంతో మొత్తం 373 ఘాట్లను నదీ తీరం వెంబడి సుమారు 9918 మీటర్ల పొడవున అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. సమీక్షకు ముందు ముఖ్యమంత్రికి వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. తన హయాంలో మూడోసారి గోదావరి పుష్కరాలు నిర్వహించే అవకాశం రావడం తన అదృష్టమని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ ఉన్నతస్థాయి సమావేశంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనిత, నారాయణ, నిమ్మల రామానాయుడు, వాసంశెట్టి సుభాష్, కందుల దుర్గేష్, బీసీ జనార్ధన్ రెడ్డితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఈలకు విరివిగా రుణాలు

రూ. 2.96 లక్షల కోట్ల మేర రుణాలను ఇచ్చినట్టు బ్యాంకర్లు వెల్లడించారు. కౌలు రైతులకు రూ. 1490 కోట్ల మేర వ్యవసాయ రుణాలు అందజేసినట్టు ముఖ్యమంత్రికి తెలిపారు. ఎంఎస?ంఈలకు రూ. 95,714 కోట్ల మేర రుణాలు జారీ చేసిన బ్యాంకర్లు సీఎంకు చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రజలకు భరోసా ఇచ్చేలా పాలన ఉండాలి. గత పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయి. ఎక్కువ వడ్డీలకు పెద్ద ఎత్తున అప్పులు తెచ్చారు. క్రెడిబిలిటీ ఉంటే తక్కువ వడ్డీలకే రుణాలు తెచ్చుకోవచ్చు. అందుకే క్రెడిబిలిటీకి, బ్రాండింగ్?కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. ఏపీలో రూ.2 లక్షల కోట్ల మేర రుణాలను రీ షెడ్యూల్ చేసుకునే అవకాశం ఉందని అంచనా వేశాం. ఇప్పటి వరకు రూ.49 వేల కోట్ల మేర రుణాల రీ షెడ్యూల్ చేశాం. రుణాల రీ-షెడ్యూల్ వల్ల రూ.1108 కోట్ల మేర ఆదా చేసుకోగలుగుతున్నాం. ప్రకృతి సేద్యం మరింత విస్తరించేందుకు బ్యాంకర్ల నుంచి ప్రోత్సాహం కోరుతున్నాం. ఎంఎస?ంఈలకు, అలాగే వివిధ కీలక రంగాలు అభివృద్ధి జరిగేలా బ్యాంకర్ల సహకారం కావాలి. వ్యాపారాల్లో బలహీన వర్గాలకు చేయూత ఇచ్చే ఎంఎస?ంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి. ఎంఎస?ంఈలకు ప్రభుత్వం, బ్యాంకర్లు వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరం ఉంది. ఎంఎంస?ంఈలను ప్రోత్సహిస్తే ప్రాథమిక రంగంతో పాటు... పారిశ్రామిక రంగం, సర్వీస్ రంగం కూడా అభివృద్ధి చెందుతుంది. అప్పుడు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రుణాలు పెద్ద ఎత్తున ఇవ్వాలి. అప్పుడే అన్ని రంగాల్లో బడుగులూ ఎదుగుతారు. వారి కోసం ప్రభుత్వాలుగా మేం చేయాల్సింది చేస్తున్నాం. బ్యాంకర్ల వైపు నుంచి సహకారం ఉండాల్సిందే. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలి. పేద-ధనికుల మధ్య తారతమ్యాలు పోవాలి."అని ముఖ్యమంత్రి అన్నారు.

**డ్వాక్రా సంఘాల తరహాలోనే రైతులకు ప్రోత్సాహం**

"పీపీపీ ప్రాజెక్టులకు వీజీఎఫ్ ఇచ్చేందుకు కేంద్రం కూడా సిద్ధంగా ఉంది. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంతో ముందుకెళుతున్నాం. సర్వీస్ సెక్టార్ పుంజుకునేందుకు అనువుగా ప్రణాళికలు చేస్తున్నాం. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే పరిస్థితి ఉండకూడదు. వ్యవసాయం సహా ఏ అవసరం వచ్చినా బ్యాంకుల వద్దకు వెళ్లి రుణాలు తీసుకునే పరిస్థితి రావాలి. బ్యాంకర్లు ఆ దిశగా పని చేయాలి. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రంగంపై దృష్టి సారించి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నాయి. డిస్కంలు కూడా కౌంటర్ గ్యారంటీ ఇస్తున్నాయనే విషయాన్ని బ్యాంకర్లు గుర్తించాలి. రాజధాని అమరావతిని ఫైనాన్స్ సంస్థలకు కేంద్రంగా చేయాలని భావిస్తున్నాం. బ్యాంకులు సహా వివిధ ఆర్థిక రంగ సంస్థలు కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాయి. 15 బ్యాంకుల కార్యాలయాల ఏర్పాటుకు ఇటీవలే శంకుస్థాపన చేశాం. నిర్మాణాలు మరింత ఊపందుకుని త్వరితగతిన పూర్తి కావాలి. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను బలోపేతం చేయాలి. టిడ్కో ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు ఆ టిడ్కో ఇళ్లకు రుణాలు ఇచ్చేందుకు కూడా బ్యాంకర్లకు ఉన్న సాంకేతిక ఇబ్బందులను అధిగమించేలా చర్యలు తీసుకుంటాం. సమస్య పరిష్కారానికి మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం... బ్యాంకర్లు కూడా సహకరించాలి. డ్వాక్రా గ్రూపు బ్యాంక్ ఖాతాలపై 15 రకాల ఛార్జీలు వేస్తున్నారు. బ్యాంకర్లు ఈ ఛార్జీలను తగ్గించాలి. భూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. గత ప్రభుత్వం 22ఏ పేరుతో భూ వివాదాలు సృష్టించింది. ఇప్పుడు భూ రికార్డులకు పూర్తి స్థాయిలో భద్రత కల్పిస్తున్నాం. క్యూఆర్ కోడ్ ఇస్తూ పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. బ్యాంకర్లు కూడా బ్యాంక్ ఖాతాల కోసం క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశ పెట్టే అంశంపై ఆలోచన చేయాలి.ఇకపై రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశానికి కలెక్టర్లను కూడా ఆహ్వానించండి."అని ముఖ్యమంత్రి సూచించారు.

**స్టార్టప్ లకు బ్యాంకర్ల సహకారం.**

ఈ సమావేశంలో స్టార్టప్ కంపెనీలకు చేయూత ఇచ్చే అంశం మీద కూడా సుదీర్ఘంగా చర్చించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పరిశ్రమలు ప్రారంభించే వారికి వివిధ బ్యాంకుల నుంచి మద్దతు ఇస్తున్నట్టు బ్యాంకర్లు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అమరావతి లోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రధాన కార్యాలయానికి యూనియన్ బ్యాంక్ సపోర్ట్ చేస్తోందని వెల్లడించారు. రాజమండ్రి స్పోక్ హబ్?కు ఎస్బీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, అనంతపురం స్పోక్ హబ్?కు కెనరా బ్యాంక్, విశాఖ స్పోక్ హబ్?కు పంజాబ్ నేషనల్ బ్యాంక్, తిరుపతి స్పోక్ హబ్?కు ఇండియన్ బ్యాంక్, విజయవాడ స్పోక్ హబ్?కు హెచ్డీఎఫ్సీ బ్యాంకులు సహకారం ఇస్తున్నట్టు ఆయా బ్యాంకర్ల ప్రతినిధులు చెప్పారు. ఇక లీడ్ బ్యాంకుగా యూనియన్ బ్యాంక్ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు తన సీఎస్సార్ నిధుల నుంచి రూ. 10 కోట్లు విరాళం ఇచ్చింది. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, సీఎస్ విజయానంద్, యూనియన్ బ్యాంక్ ఎండీ, ఆర్బీఐ ప్రాంతీయ డైరెక్టర్, నాబార్డు జీఎం. ఎస?ల్ బీసీ సమావేశానికి హాజరైన వివిధ బ్యాంకులకు చెందిన ప్రతినిధులు, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ డైరెక్టర్లు హాజరయ్యారు.

## 115 ప్లాట్ల కేటాయింపు

సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో పూర్తి పారదర్శకంగా నిబంధనల ప్రకారం అధికారులు లాటరీ ప్రక్రియ పూర్తి చేసారు..మొత్తం 16 సీఆర్డీఏ యూనిట్ల పరిధిలోని గ్రామాల?కు సంబంధించి 145 ప్లాట్లు కేటాయించేందుకు అధికారులు ఏర్పాట్లు చేసారు..అయితే వీటిలో 15 ప్లాట్ల?కు సంబంధించిన కొంత మంది రైతులు గురువారం సాయంత్రం తమకు ప్రస్తుతానికి ప్లాట్ల కేటాయింపు వాయిదావేయాలని కోరారు...వీటితో పాటు శుక్రవారం ఉదయం లాటరీ ప్రక్రియ ప్రారంభానికి ముందు సీఆర్డీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంచిన లేఅవుట్ పరిశీలించిన తర్వాత మరో 15 ప్లాట్ల?కు చెందిన రైతులు కూడా వాయిదావేయాలని కోరారు.ఈ మొత్తం 30 ప్లాట్లను మినహాయించి మిగిలిన 115 ప్లాట్లను లాటరీ ద్వారా రైతులకు కేటాయించారు. రైతులకు కేటాయించిన ప్లాట్లలో ఎక్కడా రోడ్డు శూల లేకుండా...అలాగే సీఆర్డీఏకు భూమి ఇవ్వని రైతుల ప్లాట్లలో ఎక్కడా కేటాయించలేదని సీఆర్డీఏ అధికారులు స్పష్టం చేసారు..అయితే కొంతమంది దక్షిణపు ముఖం ఉన్న ప్లాట్లను తీసుకోవడానికి అంగీక?రించ?డం లేద?ని చెప్పారు...కానీ ద?క్షిణ?పు ముఖం ప్లాట్లు రోడ్డు శూల ప్లాట్లుగా ప?రిగ?ణించ?కూడ?ద?ని,గ?తంలో కూడా ఇదే విధంగా ప్లాట్లు కేటాయించామ?ని అధికారులు తెలిపారు...మ?రోవైపు ప్ర?స్తుత ప?రిస్థితిలో కొన్ని ప్లాట్లు ప?ల్ల?పు ప్రాంతంలో ఉన్న?వ?ని,స?మాధులు ద?గ్గ?ర?గా ఉన్న ప్రాంతంలో కేటాయిస్తున్నార?ని కొంత?మంది రైతులు తీసుకోవ?డానికి వెనుకంజ వేస్తున్నార?ని అధికారులు చెప్పారు...ఇలాంటి ప్లాట్ల?ను రిట?ర్న?బుల్ ప్లాట్ లేఅవుట్ నిబంధ?న?ల ప్ర?కారం పూర్తిగా అభివృద్ధి చేసి ఇస్తామ?ని సీఆర్డీఏ అధికారులు తెలిపారు.

**గ్రామాల వారీగా ప్లాట్ల కేటాయింపు ఈ కింది విధంగా ఉంది.**

కురగల్లు - 1&2 - 5, వెలగపూడి - 10, మందడం -1&2 -15, నిడమర్రు - 1&2 - 58, పెనుమాక - 6, నెక్కల్లు - 1, అనంతవరం -1,
నేలపాడు - 2, దొండపాడు -1 , లింగాయపాలెం -6, మల్కాపురం - 10, జారీ చేసిన వారు, మీడియా విభాగం, పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారి క్యాంపు కార్యాలయం,రాయపూడి,అమరావతి.

## నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చిన తర్వాతే.. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తాం ..

జరుగుతున్నాయన్నారు. 5 ఏళ్ళ జగన్? పాలనలో టన్నెల్?-2లో 745 మీటర్లు బెంచింగ్?, 705 మీటర్లు లైనింగ్?, మాత్రమే చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో 18 నెలల్లోనే 6579 మీటర్ల బెంచింగ్? పనులు, 3644 మీటర్ల లైనింగ్? పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వం 5 ఏళ్ళలో బెంచింగ్? 745 మీటర్లు చేస్తే, కూటమి ప్రభుత్వం లో 18 నెలల్లోనే 6,579 మీటర్లు పూర్తి చేశాం అని చెప్పారు. డిసెంబర్? లో 504 మీటర్లు, జనవరిలో 312 మీటర్లు, మొత్తంగా 816 మీటర్ల లైనింగ్? పనులు చేశామని చెప్పారు. వైసిపి ప్రభుత్వం 5 ఏళ్ళలో చేసిన లైనింగ్? పనిని, తాము 50 రోజుల్లోనే చేసి చూపించామన్నారు. ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే టన్నెల్?-2లో టిబిఎం మెషిన్? తొలగింపు పనులు మొదలుపెడతామన్నారు. ఫీడర్? కెనాల్? లో 10 క్యూసెక్కుల నీరు వెళ్ళినా గట్లు తెగిపోయి, గ్రామాలు మునిగిపోతాయని నిపుణుల కమిటీ చెప్పినా, వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదు అని అన్నారు. నేడు వెలిగొండ ఫీడర్? కెనాల్? కు చంద్రబాబు భూమి పూజ చేస్తుంటే నాడు పూర్తయినట్లుగా జాతికి అంకితం అంటూ మోసం, దగా చేశారు అని మంత్రి ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం రూ.456 కోట్లతో ఫీడర్? కెనాల్? లైనింగ్?, రిటైనింగ్? వాల్? పనులు మొదలుపెట్టి, జూన్? నాటికి పూర్తిచేయబోతుందని ప్రకటించారు. నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. చుక్కనీరు ఇవ్వకుండా, జాతికి అంకితం అంటూౌ ప్రకాశం జిల్లా రైతులను మోసం చేసి, జగన్? చరిత్రలో సరిదిద్దుకోలేని తప్పిదం చేశారని మంత్రి నిమ్మల.రామానాయుడు దుమ్మెత్తిపోశారు.

## 15 నెలలు 12 రాష్ట్రాల్లో దర్యాప్తు

దర్యాప్తు బృందాలు గుర్తించాయి. 12 రాష్ట్రాలకు చెందిన సంస్థలు, వ్యక్తుల ప్రమేయం పైన సిట్? లోతుగా విచారణ చేసింది. టిటిడి లో కీలక పదవుల్లో ఉన్నవారితో సహా పలువురిని సిట్? విచారణ చేసింది. స్వయంగా నెయ్యి వాడకాన్ని సమీక్షించింది. నెయ్యి కల్తీ విధానాన్ని గమనించింది. కావాల్సిన సమాచారం పైన ఆరా తీసింది.

**సిట్ దాఖలు చేసే ఛార్జ్ షీట్‌పై సర్వత్రా ఆసక్తి ...**

టిటిడి మాజీ ఈవో శ్యామల రావుతోనూ సిట్? చర్చించింది. కావాల్సిన సమాచారాన్ని సేకరించింది. కాగాౌ కల్తీ నెయ్యికి రసాయనాల కొనుగోళ్లు, టిటిడి నుంచి నగదు ఎవరెవరికి చెల్లించారు ? కల్తీ నెయ్యి అని తెలిసినా.. తిరుమలకు ఎవరు అనుమతించారనే అంశాలపై పూర్తి స్థాయి విచారణ జరిగింది. తొలి ఛార్జ్?షీటులో 24 మందిని నిందితులుగా పేర్కొన్న దర్యాప్తు బఅందాలు.. మరో 12 మంది కూడా ఉన్నట్టు కోర్టుకు తెలిపాయి. కాగా.. ఇప్పుడు సిట్? దాఖలు చేసే ఛార్జ్? షీట్? లో ఎవరి పేర్లు ప్రస్తావనకు రానున్నాయౌ సిట్? విచారణలో భాగంగా ఏం తేల్చింది.. ఎవరి ప్రమేయం ఏంటి అనేది ఇందులో వివరించే అవకాశం కనిపిస్తోంది. దీంతో.. ఇప్పుడు సిట్? దాఖలు చేయబోయే ఛార్జ్? షీట్? పైన సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## కూటమిని కూల్చలేరు

తీసుకుంటారని, అవసరమైతే వారిని 'రీకాల్? చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి రాకుండా ప్రజాతీర్పును గౌరవించనివారికి 2029లో కూడా హోరమైన పరాజయం తప్పదన్నారు. తమ పార్టీ నేత నారా లోకేష్? నిరంతరం ప్రజల్లో ఉంటూ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పారు. లోకేష్? కృషివల్ల ప్రపంచస్థాయి ఇన్వెస్టర్లకు రాష్ట్రంపై గట్టి నమ్మకం ఏర్పడిందన్నారు.

**దళితుల సంక్షేమంపై జగన్? మొసలి కన్నీరు: వర్ల రామయ్య**

దళిత పారిశ్రామికవేత్తల గురించి మాజీముఖ్యమంత్రి వైఎస్? జగన్?మోహన్? రెడ్డి మొసలికన్నీరు కారుస్తున్నారని టిడిపి పొలిట్?బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు.జగన్? పాలనలో దళిత పారిశ్రామికవేత్తలకు కేవలం రూ.413.కోట్లు మాత్రమే ఇచ్చారని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలోనే రూ.267కోట్లు విడుదల చేశామని చెప్పారు. దళితులకు అమలవుతున్న వివిధ పథకాలను జగన్? నిలిపివేశారని విమర్శించారు. పారిశ్రామికవేత్తలను, దళిత సంఘాలను రెచ్చగొట్టి ప్రభుత్వంపైకి ఉసిగొల్పాలని చూస్తున్నారని ఆరోపించారు. మంత్రి అనగాని సత్యప్రసాద్? ఏ ఆధారాలతో పేర్ని నాని మాట్లాడుతున్నారని మాజీ ఎమ్మెల్సీ పి అశోక్?బాబు ప్రశ్నించారు.

**సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు**

స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్? చంద్రబోస్? జయంతి వేడుకలు టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగాయి. నేతాజీ చిత్రపటానికి ఆ పార్టీ రాష్ట్రఅధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తదితరులు పూలమాలలు వేసి నివాళలర్పించారు. నేతాజీ చూపిన దేశభక్తి, పోరాట పటిమ నేటి తరం నాయకులకు, యువతకు ఎంతో అవసరమని పల్లా అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్‌బాబు, నాయకులు నీలాయపాలెం విజరుకుమార్?, జి రఘురామరాజు, ఏవి రమణ, దారపనేని నరేంద్రబాబు, పి కృష్ణ, వెంకటేశ్వరరాఉవ, నాగరాజు, రమేష్, వల్లూరు కిరణ్ తదితరులు పాల్గన్నారు.

## నేటి నుండి విశాఖ ఉత్సవ్

సరికొత్త చరిత్ర సృష్టించనుంది. విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో జనవరి 24 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగే ఈ వేడుకలు అతిరథ మహారథుల సమక్షంలో నేడు అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి. వినోదం, సంస్కృతి, సాహస క్రీడలు, ఆహారం మరియు సామాజిక భాగస్వామ్యం కలగలిసిన భారీ వేడుక ఇది. ఇప్పటికే మైసూర్, కోల్?కతా స్థాయిలో విజయవాడ దసరా ఉత్సవాలను నిర్వహించి ఘన విజయం సాధించిన కూటమి ప్రభుత్వం అమరావతిలో నిర్వహించిన 'ఆవకాయ్ - ఫెస్టివల్ ఆఫ్ సినిమా ఁ లిటరేచర్' జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్ తరహాలో మన సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పింది. అదే విధంగా గండికోట ఉత్సవ్, ఫ్లెమింగో ఫెస్టివల్, కోనసీమ ప్రభల తీర్థాన్ని నిర్వహించి అదే స్ఫూర్తితో విశాఖ ఉత్సవ్?ను భారతదేశపు అతిపెద్ద కోస్టల్ (తీరప్రాంత) పండుగగా నిర్వహించనుంది కూటమి ప్రభుత్వం. 26 కిలోమీటర్ల సుందరమైన తీరప్రాంతం ప్రధాన కేంద్రంగా సాగే ఈ ఉత్సవం, ప్రాంతీయ అభివృద్ధిని మరియు పర్యాటక గర్వాన్ని చాటిచెబుతూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపును తీసుకురానుంది. విశాఖ ఉత్సవం కేవలం వేడుక మాత్రమే కాదు, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు ఒక గొప్ప ఊతం. ఇప్పటికే వివిధ మంత్రిత్వ శాఖలతో, అధికారులతో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ అధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాటలు సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేలా ప్రణాళికలు రచించారు. సముద్ర తీరానికి రండి... సంస్కృతిలో ఓలలాడండి... కొండల అందాలను ఆస్వాదించండి అంటూ మంత్రి కందుల దుర్గేష్ ఈ వేడుకకు పిలుపునివ్వడం సర్వత్రా ఆసక్తిని రేకెత్తించింది.

**లివిశాఖ ఉత్సవ్ -- "సాగరం నుండి శిఖరం వరకు"(ాముఖ్ శీాానిఎ)లి**

విశాఖ ఉత్సవం కేవలం విశాఖ నగరానికే పరిమితం కాదు, ఇది ఒక అద్భుతమైన పర్యాటక ప్రయాణం. విశాఖకు బ్రాండ్ ఇమేజ్ ను తీసుకొచ్చే విధంగా ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది కూటమి ప్రభుత్వం. 20 వేదికలు, 500 కు పైగా ఈవెంట్లలో 650 మంది కళాకారులు పాల్గొనేలా అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ ఉత్సవం ద్వారా దాదాపు రూ.500 కోట్లకు పైగా ఆర్థిక లావాదేవీలు జరిగేందుకు అవకాశం ఉంది. జీడీపై ప్రభావం చూపనుంది ఈ వేడుక. తద్వారా హోటల్స్, ట్రాన్స్?పోర్ట్, ఫుడ్ మరియు క్రియేటివ్ రంగాల్లో 3000 మందికి పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కలిగే అవకాశం ఉంది. 1,800 మంది సహాయక సిబ్బందికి ఉపాధి లభిస్తుంది. ఇది స్థానిక జీవనోపాధిని మరియు హాస్పిటాలిటీ రంగాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుందని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అంతేగాక 500 మందికి పైగా చిన్న వ్యాపారులు (మీావీజుం), కళాకారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించుకునే అవకాశం ఇచ్చింది పర్యాటకశాఖ. వైజాగ్ -- అనకాపల్లి -- అరకు అభివృద్ధి కారిడార్ "సీ టు స్కై" అనే కాన్సెప్ట్ ఈ మూడు ప్రాంతాలను ఒకే పర్యాటక మరియు అభివృద్ధి వారధిగా అనుసంధానిస్తుంది. సీ టూ స్కై స్లోగన్ తో జరిగే ఈ ఉత్సవంలో భాగంగా సముద్ర తీర అందాలతో అలరారుతున్న విశాఖపట్నం గ్లోబల్ కోస్టల్ ఎకాలజీకి వేదికగా, అనకాపల్లి వారసత్వం, హస్తకళలు, ఎకో-టూరిజం, లైవ్ ఎంటర్?టైన్?మెంట్ హబ్?లు, లాజిస్టిక్స్ కనెక్టివిటీ, సంస్కృతి, రుచికరమైన వంటకాలు మరియు ఎంఎస?ంఈలకు చిరునామాగా, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లో గిరిజన సంస్కృతి, గిరిజన వారసత్వం, ఎకో-టూరిజం, సాహస క్రీడలు, సాంస్కృతిక వినోదం, స్థిరమైన జీవనోపాధి, ప్రకృతి రమణీయతకు నిదర్శనంగా ఈ ఉత్సవాలు సాగనున్నాయి. స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యక్రమం జరుగనుంది. ఈ ప్రాంతాలన్నీ కలిసి ఒక సమతుల్య, సమగ్రమైన మరియు ప్రపంచ స్థాయి పోటీతత్వం కలిగిన పర్యాటక కారిడార్?గా రూపుదిద్దుకుంటున్నాయి.

**ఇది ప్రజల పండుగ, మన సంస్కృతికి అద్దం పట్టే వేదిక: మంత్రి కందుల దుర్గేష్**

విశాఖ-అనకాపల్లి-అరకు ప్రాంతాలను ఒకే పర్యాటక జోన్?గా కలిపి అభివృద్ధి చేస్తోంది పర్యాటక శాఖ. జీఐ ట్యాగ్ పొందిన అరకు కాఫీని, అక్కడి ప్రత్యేకమైన వాతావరణాన్ని ప్రపంచానికి పరిచయం చేయడం తద్వారా ఇక్కడి గిరిజన సంస్కృతిని ఫరిడవిల్లేలా చేస్తోంది. హిమాలయాల వెలుపల మంచు కురిసే అరుదైన ప్రాంతం మన అందమైన అరకు. విశాఖ ఉత్సవ్ ద్వారా దానికి మరింత పర్యాటక సొబగులు అద్దుతోంది పర్యాటక శాఖ. గోవా కార్నివాల్ ఎలాగైతే ప్రపంచాన్ని ఆకర్షిస్తుందో, అదే స్థాయిలో మన విశాఖ ఉత్సవ్?ను తీర్చిదిద్దుతోంది. ఇది ప్రజల పండుగ, మన సంస్కృతికి అద్దం పట్టే వేదిక అని మంత్రివర్యులు కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

**విశాఖ ఉత్సవ్ కు దాదాపు 10 లక్షల మంది పర్యాటకులు వస్తారని అంచనా**

జనవరి 24 నుండి ఫిబ్రవరి 1 వరకు (9 రోజుల పాటు) జరిగే ఈ వేడుకకు సుమారు 10 లక్షల మంది పర్యాటకులు వస్తారని అంచనా.. ఉదయం వేళల్లో పరేడ్లు, బోటింగ్, బీచ్ వాలీబాల్, కబడ్డీ, హెలికాప్టర్ రైడ్స్, హాట్ ఎయిర్ బెలూన్ అనుభవాలు, సైక్లింగ్, బోట్ రైడ్స్ తదితర అడ్వెంచర్ స్పోర్ట్స్, యోగా, ఆర్ట్ ఇన్?స్టాలేషన్స్ మరియు పిల్లల కోసం ప్రత్యేక పోటీలు, ముగ్గుల పోటీలు వంటల పోటీలు, పాటలు మరియు నృత్య పోటీలు తదితర ఫ్యామిలీ యాక్టివిటీస్ ఉంటాయి. అదే విధంగా ధ్యాన శిబిరాలు మరియు దేవాలయ జాతర వేడుకలు ఉంటాయి. సాయంత్రం స్థానిక కళాకారులు, జాతీయ స్థాయి సినీ తారలు మరియు లైవ్ బ్యాండ్?ల చేత అద్భుత ప్రదర్శనలు, విభిన్న సాంస్కృతిక ప్రదర్శనలు, కామెడీ షోలు, నైట్ మార్కెట్లు, సంగీత విభావరిలు, ఫ్లీ మార్కెట్, ఫుడ్ స్టాల్స్, ఎక్స్?పీరియన్స్ సెంటర్లు, విజిటర్ మార్కెట్లు మరియు బీచ్ షాక్స్ తదితర ప్రజలను అలరించే కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ప్రత్యేక ఆకర్షణగా డ్రోన్ షోలు, బాణసంచా ప్రదర్శనలు మరియు ఏరియల్ యాక్ట్స్ ఉంటాయి.

**వేదికలు, ప్రాంతాలు ఁ కార్యక్రమాలు**

విశాఖపట్నంలో జనవరి 24 నుండి 31 వరకు కార్యక్రమాలు జరుగనున్నాయి. ఆర్.కె. బీచ్ ప్రధాన వినోద వేదిక కానుంది. ఇక్కడ ప్రతిరోజూ సాయంత్రం 6:00 నుండి రాత్రి 10:00 గంటల వరకు లైవ్ కచేరీలు మరియు డ్రోన్ షోలు నిర్వహించబడుతాయి. ఎంజీఎం గ్రౌండ్స్ లో ప్రారంభ వేడుక, పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పుష్ప ప్రదర్శన, కిడ్స్ జోన్?లు, ఆహార మరియు షాపింగ్ స్టాల్స్ ఉండనున్నాయి. రుషికొండ బీచ్ లో సాహస, జల క్రీడలు, స్కూబా డైవింగ్, హెలికాప్టర్ రైడ్స్ జరుగుతాయి. పోర్ట్ స్టేడియం లో 50% తగ్గింపు ధరతో వినోద క్రీడలు, వాటర్ స్పోర్ట్స్ జరుగుతాయి. సాగర్ నగర్ బీచ్ లో లైఫ్ స్టైల్, విశ్రాంతి జోన్?లు ఉండనున్నాయి. జనవరి 27,28లో భీమిలి బీచ్ లో సాంస్కృతిక ప్రదర్శనలు, బోట్ రేసులు జరుగుతాయి. జనవరి 31న కార్నివాల్ వాక్ జరుగుతుంది. విశాఖలోని సన్ ఇంటర్నేషనల్ కాలేజ్ లో జనవరి 28,29న ఉదయం 10:00 గంటల నుండి వంటల పోటీలు జరుగుతాయి.

అనకాపల్లి జిల్లా బొజ్జన కొండలో జనవరి 29 , 30 తేదీల్లో ధ్యానం, వారసత్వ కార్యక్రమాలు జరుగుతాయి. స్థానిక ఉపమాక, నూకాంబిక ఆలయాల్లో జానపద నృత్య కార్యశాలలు జరుగుతాయి. కొండకర్ల ఆవ లో ఎకో-టూరిజం వర్క్?షాప్?లు, హస్తకళలు మరియు బోటింగ్ నిర్వహించబడుతాయి. ముత్యాలంపాలెం, రేవు పోలవరం బీచ్?లో పారామోటార్ రైడ్స్ జరుగుతాయి. బెల్లం మార్కెట్ యార్డ్ లో ఫ్లీ మార్కెట్ మరియు సామాజిక వినోద కార్యక్రమాలు జరుగుతాయి. స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియం సాంస్కృతిక ప్రదర్శనలు మరియు స్టార్ కన్సర్ట్స్ నిర్వహించబడుతాయి. జనవరి 29న రామ్ మిరియాల లైవ్ ఫర్ఫార్మెన్స్ జరుగుతుంది. 30 జనవరిన సింగర్స్ సునీత / భీమ్స్ సిసిరోలియో సంగీత విభావరి జరుగనుంది. అరకులో 30 జనవరి, 1 ఫిబ్రవరిన సైక్లింగ్ ట్రైల్స్, గిరిజన ఊరేగింపులు, జానపద ప్రదర్శనలు, నేచర్ వాక్స్, కాఫీ ఫెస్టివల్స్, ఎకో-టూరిజం మరియు అరకు పరిసర ప్రాంతాల్లో ప్రతిరోజూ సాంస్కృతిక వినోద కార్యక్రమాలు జరుగుతాయి.

**విశాఖ అంతర్జాతీయ ఖ్యాతి - ఒక చారిత్రక సందర్భం**

విశాఖపట్నం నేడు ఒక వ్యూహాత్మక మలుపులో నిలిచి ఉంది. లోతైన సముద్ర ఓడరేవు, అంతర్జాతీయ విమానాశ్రయం, పారిశ్రామిక కారిడార్లు, సాంకేతిక వ్యవస్థ, నావికాదళ ఉనికి మరియు ప్రపంచ స్థాయి తీరప్రాంతంతో విశాఖపట్నం గ్లోబల్ మార్కెట్?కు భారతదేశపు తూర్పు ముఖద్వారంగా ఎదుగుతోంది. విశాఖ ఉత్సవం కేవలం ఒక పండుగ మాత్రమే కాదు; ఇది అంతర్జాతీయ పెట్టుబడిదారులు, పర్యాటకులు మరియు సంస్థలకు ఒక వ్యూహాత్మక సంకేతం. మౌలిక సదుపాయాలు, పాలన, భద్రత, జీవనశైలి మరియు అభివృద్ధి స్థాయిలో విశాఖ నగరం ప్రపంచంలోని ప్రముఖ తీరప్రాంత నగరాలతో పోటీపడగలదని ఈ ఉత్సవం ప్రపంచానికి చాటిచెబుతోంది.

**పర్యాటకుల భద్రతే తొలి ప్రాధాన్యత**

పర్యాటకుల భద్రతే తొలి ప్రాధాన్యతగా, పోలీస్, మున్సిపల్, ఫైర్, మెడికల్ మరియు రవాణా శాఖల సమన్వయంతో ప్రభుత్వం పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. గ్లోబల్ స్టాండర్డ్స్?తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి 'శ్రేయాస్ మీడియా' సంస్థ సహకరిస్తోంది. విశాఖను "ఇండియాస్ గ్లోబల్ యూత్ ఁ టూరిజం క్యాపిటల్" గా మార్చడమే అంతిమ లక్ష్యంగా ఉత్సవం జరుగనుంది. అందులో భాగంగా 2026 ను ఫౌండేషన్ ఇయర్ గా, 2027 లో అంతర్జాతీయ భాగస్వామ్యాలు, 2028 లో ఆసియాలోనే అత్యుత్తమ కోస్టల్ ఫెస్టివల్?గా తీర్చిదిద్దుతున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.

**విశాఖ ఉత్సవ్ ను విజయవంతం చేయాలని పిలుపు**

రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఉత్సవ వాతావరణం కనిపిస్తుందంటే అందుకు కారణం పరిపాలన దక్షుడైన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర సహకారం వల్లనే సాధ్యమైందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మీ పిల్లలు, పెద్దలతో కలిసి రండి, పండుగను ఆస్వాదించండి అని కుటుంబాలకు, ఇది మీ వేదిక, మీ ఉత్పత్తులను ప్రపంచానికి చూపండి అని వ్యాపారులకు, కళాకారులకు, ఈ ఉత్సవం మీది, మీ ఉత్సాహమే దీనికి ప్రాణం అని యువతకు, "సాగరం నుండి శిఖరం వరకు" ప్రయాణాన్ని ప్రపంచం నలుమూలలకు తీసుకెళ్లండని మీడియా ప్రతినిధులకు మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు.ఉత్తరాంధ్ర సాంస్కృతిక వైభవాన్ని, ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే 'విశాఖ ఉత్సవ్-2026' ను విజయవంతం చేయాలని కోరారు. ఇప్పటికే విశాఖ ఉత్సవ్ పై స్థానిక ప్రజాప్రతినిధులు, విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రులు శ్రీ కందుల దుర్గేష్, శ్రీమతి వంగలపూడి అనిత, శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి, శ్రీ డోలా బాలవీరాంజనేయ స్వామి, శ్రీ కొల్లు రవీంద్ర గారు పాల్గొని ఉత్సవాల నిర్వహణపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ ఉత్సవాల ప్రారంభ వేడుకలు విశాఖపట్నం లో వైభవంగా మొదలై తొమ్మిది రోజుల పాటు ఘనంగా సాగి అనకాపల్లిలో ముగుస్తాయని,తద్వారా విశాఖ బ్రాండ్ ఇమేజ్?ను విశ్వవ్యాప్తం చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర పర్యాటక రంగానికి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా ఈ ఉత్సవాలను ప్లాన్ చేస్తున్నట్లు మంత్రులు తెలిపారు. స్థానిక కళాకారులకు ప్రాధాన్యత ఇస్తూనే, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశాఖ బ్రాండ్ ఇమేజ్?ను పెంచేలా కార్యక్రమాలు ఉంటాయని స్పష్టం చేశారు. వివిధ శాఖల సమన్వయంతో భద్రత, రవాణా, సౌకర్యాల విషయంలో ఎక్కడా లోటు లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు.

## మంత్రి లోకేష్‌కు డిప్యూటి సిఎం పవన్ శుభాకాంక్షలు

వాతావరణం నెలకొల్పేందుకు లోకేష్? వేస్తున్న అడుగులు అభినందనీయమన్నారు. కేవలం విద్యారంగమే కాకుండా, ఐటీ మంత్రిగా రాష్ట్రంలో దిగ్గజ సంస్థల స్థాపనకు లోకేష్? చేస్తున్న కృషి యువతకు కొత్త ఆశలు చిగురింపజేస్తోందని కొనియాడారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే దిశగా లోకేష్? సిద్ధం చేసిన ప్రణాళికలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతాయని పవన్? ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సేవలో లోకేష్? నిరంతరం కొనసాగుతూ, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ఆయనకు మరింత శక్తిని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పవన్? కల్యాణ్? తన సందేశంలో పేర్కొన్నారు.

# సంపాదకీయం

## సం'పన్నుల' లేఖ

పెరుగుతున్న ఆర్థిక అసమానతల నేపథ్యంలో తమపై సంపద పన్ను మరింత విధించాలని కోరుతూ ప్రపంచ శత కోటీశ్వర్లు వివిధ దేశాల నేతలకు లేఖ రాయటం ఆసక్తికరమైన విషయం. దావోస్?లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో ఈ లేఖను విడుదల చేయడం, దీనిపై 24 దేశాలకు చెందిన 400 మంది సంతకాలు పెట్టటం– పెట్టుబడిదారీ వ్యవస్థ వైఫల్యానికీ, అది అంతరాలను పెంచుతుందనే ఒప్పుకోలుకూ సంకేతం. దోపిడీకి కూడా మానవీయ ముఖం తగిలిస్తేనే అది ఎంతోకొంత కాలం మనగలుగుతుందీ అన్న ముందస్తు జాగ్రత్తకు ఇదొక నిదర్శనం.

సోవియట్? రష్యా కుప్పకూలిపోయాక -- పెట్టుబడిదారీ వ్యవస్థకు ఎదురే లేదని, అది తప్ప ప్రపంచ ప్రగతికి ఇంకే మార్గం లేదని నయా ఉదారవాదులు చేసిన వీరంగం ఇంతా అంతా కాదు. అయితే, ఆ ఊకదంపుడు వాదం నిజం కాదని రుజువవటానికి ఎంతో కాలం పట్టలేదు. గత ముప్పరు ఏళ్ల నుంచి ఎప్పటికప్పుడు పెట్టుబడి వైఫల్యం, ఉదార ఆర్థిక విధానాల డొల్లతనమూ రుజువవుతూనే ఉన్నాయి. ఒకపక్క భవంతులు ఆకాశాన్ని తాకుతున్నా, ఉత్పత్తులు గుట్టలుగా పేరుకుపోతున్నా, వ్యక్తిగత రుణాలూ, ఇఎంఐలతో ఊతంగా నిలిచామని అనుకున్నా– అవన్నీ అంతరాలను మరింత పెంచాయి తప్ప ప్రజల వాస్తవ అభివృద్ధికి తోడ్పడలేకపోతున్నాయి. విద్య, వైద్యం, ఇల్లు వంటి ప్రాథమిక అవసరాలను నెరవేర్చుకోవటానికే ప్రపంచ ప్రజానీకం నానా తంటాలూ పడాల్సి వస్తోంది. పెట్టుబడిదారీ వ్యవస్థ వెయ్యి పడగలెత్తి, అంతర్జాతీయ ఫైనాన్స్? పెట్టుబడిగా స్వైరవిహారం చేస్తోంది. ఫలితంగా ప్రపంచంలోని 99 శాతం మంది కనీసావసరాల కోసం విలవిల్లాడుతుంటే -- ఒక శాతంగా ఉన్న సంపన్నులు క్షణక్షణానికీ శత సహస్ర కోటీశ్వరులుగా పడగలెత్తుతున్నారు.

గతేడాది నవంబర్లో జి20 దేశాల శిఖరాగ్ర సమావేశం సందర్భంగా విడుదల చేసిన నివేదిక పెరుగుతున్న అంతరాల గురించి ఉద్ఘోషించింది. 90 శాతం మంది జనాభా నివసిస్తున్న 83 దేశాల్లో ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని వెల్లడించింది. "గడిచిన ఇరవై ఏళ్లలో అనేక దేశాలు ప్రజావసరులను కోల్పోవడమే కాక, తీవ్రమైన అప్పుల్లో కూరుకుపోయాయి. ఆ దేశాల మొత్తం సంపద 1980 నాటికి 40 ట్రిలియన్? డాలర్లు కాగా, 2024 నాటికి దాని విలువ 50 ట్రిలియన్? డాలర్లు మాత్రమే! అదే కాలంలో ప్రయివేటు సంపద 80 ట్రిలియన్? డాలర్ల నుంచి 500 ట్రిలియన్? డాలర్లకు పెరిగింది. ఈ దేశాలన్నింటా పెట్టుబడిదారులు సహస్ర కోటీశ్వరులుగా అవతరించారు." అని లెక్కలతో సహా వక్కాణించింది. దేశ ఉమ్మడి వనరుల మీద కోట్లాదిమంది శ్రమతో సృష్టించిన సంపద కొందరి దగ్గరే పోగుపడింది. దీంతో, పెట్టుబడిదారీ వ్యవస్థ వేళ్లూనుకున్న అన్ని దేశాల్లోనూ ఆర్థిక సంక్షోభం ముదురుపాకాన పడుతోంది. నిరుద్యోగం, ఆదాయ క్షీణత అంతకంతకు ఆందోళనకరంగా పెరుగుతున్నాయి. మనదేశంలోనూ ఆర్థిక వ్యత్యాసాలు తీవ్రంగా పెరిగిన వైనాన్ని అనేక నివేదికలు తేటతెల్లం చేశాయి. దేశంలోని 40 శాతం సంపద ఒక శాతంగా ఉన్న అంబానీ, అదాని వంటి కుబేరుల వద్ద పోగుపడింది. గత పాతికేళ్లలో దేశంలో సృష్టించిన సంపదలోని 62 శాతం వారి వద్దకే చేరింది. అట్టడుగున ఉన్న 50 శాతం సామాన్య ప్రజలతో పోలిస్తే– వారి సంపద ఆరున్నర రెట్లు ఎగబాకింది. మోడీ ప్రభుత్వం తలసరి ఆదాయ లెక్కలతోనూ, జిడిపి గణాంకాలతోనూ బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నా– వాస్తవ పరిస్థితి ఏమిటో ప్రజల జీవన సరళిలో కళ్లకు కడుతోంది. ఆర్థిక అంతరాలు తీవ్రంగా పెరిగినప్పుడు, వాటి కష్టనష్టాలు జీవితంలో ప్రతిఫలిస్తున్నప్పుడు ప్రజలు చూస్తూ ఊరుకోరు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ఇప్పటికే ఆందోళనలు తీవ్రతరమవుతున్నాయి. వాటి నుంచి దారి మళ్లించటానికి పాలకులు మతోన్మాదం, జాతోన్మాదం, యుద్ధోన్మాదం వంటి వ్యూహాలను అనుసరించటమూ కనిపిస్తోంది. ఉద్వేగాలూ, ఉద్రేకాలూ తాత్కాలికంగా ప్రజలను మభ్యపెట్టినా ఎల్లకాలమూ అది సాగదు. ఆ సాగని రోజు సంభవించినప్పుడు ఉత్పన్నమయ్యే పరిణామాలు ఎలా ఉంటాయో పెట్టుబడిదారులకు తెలుసు. కాబట్టే అంతరాలను తగ్గించటం గురించి ముందస్తు జాగ్రత్తగా మాట్లాడ్డం మొదలెట్టారు. సంపన్నులపై పన్ను పెంచటం గురించి మనదేశంలోనూ చాలాకాలంగా చర్చ సాగుతోంది. రుణాల మాఫీ, ఉచితంగా భూపందేరం, రాయితీల కల్పన వంటి చర్యలతో కార్పొరేట్ల సేవ చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా ప్రజల పక్షం ఆలోచించాలి. శత కోటీశ్వరులపై అవసరమైనంత పన్ను విధించి, సామాన్యుల శ్రేయస్సుకు వినియోగించాలి.

## ప్రజల సంక్షేమానికి కృషి







**తుని, తెలుగు రాష్ట్రం ప్రతినిధి**

యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్న యువ నేత గౌరవ ఐటీ మరియు మానవ వనరుల శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ ప్రజల సంక్షేమం వారి ఉన్నతికి కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్, తుని ఎమ్మెల్యే శ్రీమతి యనమల దివ్య అన్నారు.కాకినాడ జిల్లా తుని మండలంలోని తేటగుంట క్యాంప్ కార్యాలయంలో మానవ వనరుల శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారి జన్మదిన వేడుకలు సేవా కార్యక్రమాలతో ఘనంగా జరిగాయి.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీమతి యనమల దివ్య గారు మానవ వనరుల శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పేదలకు వికలాంగులకు ఫ్రూట్స్ అందజేసారు.సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయిలతో కలిసి పేదలకు దుప్పట్లు, వికలాంగులకు నాలుగు ట్రై సైకిళ్లు అందజేశారు. ఈసందర్భంగా శ్రీమతి యనమల దివ్య గారు మాట్లాడుతూ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి గా కార్యకర్తల సంక్షేమం కోసం భీమా సౌకర్యాన్ని కల్పించారన్నారు. అదేవిధంగా ప్రతి నిరుపేదకు ఆర్థిక దన్ను ఇస్తూ సంక్షేమ పథకాలకు రూపకల్పన చేస్తున్నారన్నారు.తేటగుంట నాయకులు గొర్ల వీరబాబు గజ్జి అప్పలరాజు,పేరూరి కృష్ణ,గజ్జి రాంబాబు,కొల్లు సత్తిబాబు,చామంతి సత్తిబాబు కోన కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెంలో ఘనంగా వసంత పంచమి

### చిన్నారులకు శాస్త్రోక్తంగా సామూహిక అక్షరాభ్యాసాలు

**రావులపాలెం, జనవరి 23, ( తెలుగు రాష్ట్రం)**



వసంత పంచమి (సరస్వతి జయంతి) పర్వదినం సందర్భంగా రావులపాలెం శ్రీ సత్యసాయి సేవాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సత్యసాయి సేవా కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు శాస్త్రోక్తంగా సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితుడు బ్రహ్మశ్రీ పెదశనగంటి సీతారామశర్మ అవధాని బ్రహ్మత్వంలో సుమారు 50 మంది చిన్నారులతో అక్షరాభ్యాసాలు? చేయించారు. విఘ్నేశ్వర పూజ, సరస్వతి దేవి పూజ నిర్వహించిన అనంతరం తల్లిదండ్రులు పిల్లల్ని ఒడిలో కూర్చోబెట్టుకుని,మొదట బియ్యం పల్లెంలో పసుపు కొమ్ముతో, తరువాత పలక పైన, ఆ తరువాత పుస్తకం పైన "ఓం నమః శివాయః సిద్ధం నమః" అనే మూలమంత్రాన్ని పిల్లల చేత రాయించారు. పిల్లలందరికీ వేదాశీర్వచనం చేసారు. ఈ పూజకు సంబంధించిన పూజా ద్రవ్యాలు, పలక, పుస్తకం, పెన్నులను శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఉచితంగా అందించారు.ఈ సామూహిక అక్షరాభ్యాసాలు గత 15 సంవత్సరాలుగా జరుగుతున్నాయని, ఈ కార్యక్రమంలో సుదూర ప్రాంతాల నుండి భక్తులు పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు. ంఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొవ్వూరి వివేకానందరెడ్డి, నడింపల్లి రామకృష్ణంరాజు, సిద్దిరెడ్డి రామకృష్ణ, వెలగల హరిరామచంద్రారెడ్డి, పెరవలి వెంకటేశ్వరరావు, మన్యం పర్వత వర్ధనరావు, సాయిభక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వినూత్నంగా ఏపీ మంత్రి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు




**రావులపాలెం, జనవరి 23 ( తెలుగు రాష్ట్రం):**

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా శుక్రవారం రావులపాలెంలో తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం (టీఎన్?ఎస్?ఎఫ్?) నియోజకవర్గ అధ్యక్షుడు రాచకొండ సతీష్ ఆధ్వర్యంలో స్థానిక గౌతమి గోదావరి నది మధ్యలోని ఇసుక తిన్నలపై సాండ్ ఆర్ట్ రూపొందిస్తూ లోకేష్?కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వినూత్న సాండ్ ఆర్ట్ కార్యక్రమాన్ని స్థానికులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, టీఎన్?ఎస్?ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు సతీష్?ను అభినందిస్తూ, ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు యువతలో కొత్త ఆలోచనలకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్?ఎస్?ఎఫ్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, విద్యారంగ సంస్కరణల పట్ల యువతకు అపారమైన విశ్వాసం ఉందని సతీష్ తెలిపారు.

## బాల్య వివాహాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి : సిడిపిఓ గజలక్ష్మి

**రావులపాలెం జనవరి 23 ( తెలుగు రాష్ట్రం ):**



బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కొత్తపేట సిడిపిఓ ఎ గజలక్ష్మి అన్నారు.మండల కేంద్రం కొత్తపేట ప్రాజెక్టు కార్యాలయం వద్ద ఐసిడిఎస్ సూపర్ వైజర్ లు ఆధ్వర్యంలో జరిగిన బాల్యవివాహ ముక్తి భారత్ కార్యక్రమంలో కొత్తపేట సిడిపిఓ ఎ గజలక్ష్మి పాల్గొన్నారు. ఈసందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ బాల్య వివాహ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆడపిల్లలు 18 సం.లు,అబ్బాయిలు 21 సం.లు నిండిన తరువాతే వివాహం చేసుకోవాలని తెలిపారు. బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలు గూర్చి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమాలు 100రోజులు 2025 నవంబరు 22 నుండి2026 మార్చి 8వరకూ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమాలు బాల్య వివాహ ముక్తి భారత్ గా బాల్యవివాహ నిర్మూలనకు తోడ్పడతాయని అన్నారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ లు,అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## తాతకు తగ్గ మనవడు... తండ్రికి తగ్గ తనయుడు నారా లోకేష్

**యువతరానికి, తెలుగుదేశం పార్టీకి ఆశాజ్యోతి**
**పనితీరుతో ప్రధాని మోడీ ప్రశంసలు**
**లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే బండారు**

**రావులపాలెం, జనవరి 23, ( తెలుగు రాష్ట్రం)**

తాతకు తగ్గ మనవడు, తండ్రికి తగ్గ తనయుడు మంత్రి నారా లోకేష్ అని, భవిష్యత్తులో ఆయన నారా చంద్రబాబు నాయుడు తరహాలో విజనరీ నాయకునిగా, ప్రజా నేతగా, ఉజ్వలమైన భవిష్యత్తుతో మరిన్ని ఉన్నత రాజకీయ శిఖరాలు అధిరోహిస్తారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పలు చోట్ల వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా కొత్తపేట బోడిపాలెం వంతెన వద్ద ఉన్న కనకదుర్గమ్మ ఆలయం, ఆంజనేయ స్వామి వారి ఆలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భారీ కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అలాగే స్థానిక శ్రీకృష్ణ దేవరాయ కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మొత్తం 41 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యనభ్యసించి, రాజకీయాల్లోకి వచ్చిన మొదట్లో సంక్షేమ పథకాల అమలు కోసం నారా లోకేష్ సూచించిన డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) విధానాన్నే నేడు దేశమంతా అనుసరిస్తోందని గుర్తు చేశారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన అటువంటి విధానాన్ని రూపొందించిన గొప్ప నాయకుడు నారా లోకేష్ అన్నారు. ఆయన రాజకీయాల్లోకి వచ్చాక ప్రత్యర్థుల నుంచి అనేక రకాల దుష్ప్రచారాలను, విమర్శలను ఎదుర్కొన్నారని, అయినా అమేయమైన ధైర్యంతో ముందుకు సాగి గొప్ప నాయకుడిగా ఎదిగారన్నారు. 2014– 19 మధ్య పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఆ శాఖకే వన్నె తెచ్చేలా గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం, ఎల?డీ దీపాలు ఏర్పాటు మొదలైన అభివృద్ధి కార్యక్రమాలతో జాతీయస్థాయిలో ఎన్నో అవార్డులు స్వీకరించడం మనం చూసామన్నారు. 2019 తరువాత జగన్ తన అరాచక పాలనతో రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేస్తూ, తెలుగుదేశం పార్టీని మనుగడ లేకుండా చేయాలనే దురుద్దేశంతో తెలుగుదేశం పార్టీపై దాడి చేస్తూ, కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేస్తూ పాలన సాగించిన కాలంలో నారా లోకేష్ సాహసోపేతంగా వాటన్నిటిని ఎదుర్కొని, మొక్కవోని ధైర్యంతో కార్యకర్తలకు అండగా నిలబడ్డారన్నారు. యువగళం పాదయాత్రతో రాష్ట్రమంతా పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకున్నారన్నారు. పాదయాత్ర చెయ్యకుండా వ్యాన్లు, మైకులు సీజ్ చేయడం, వాలంటీర్లను అరెస్టు చేయడం వంటి ఎన్నో దుర్మార్గాలు నాడు జగన్ చేసినా ధీటుగా ఎదుర్కొని, ప్రజల్లోకి వెళ్లారని, ఇదే సమయంలో చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టు చేస్తే పాదయాత్రను తాత్కాలికంగా ఆపివేసి ఆయనకు,పార్టీకి అండగా నిలిచి మరలా చంద్రబాబు జైలు నుంచి విడుదలైన తర్వాత పాదయాత్ర పూర్తి చేశారన్నారు. ఈ విధంగా ఎన్నో కష్టనష్టాలు ఓర్చుకుని పట్టు వదలని విక్రమార్కుడిలా 3132 కిలోమీటర్లు పాదయాత్ర చేశారన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలిచి 39 సంవత్సరాలు





అయిందని, అటువంటి నియోజకవర్గంలో 2019లో నారా లోకేష్ పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయారని, అయినా పట్టు వదలకుండా ఎక్కడ ఓడిపోయానో అక్కడే గెలవాలని ఆ నియోజకవర్గంలో ప్రజలతో మమేకమవుతూ ఆ నియోజకవర్గాన్ని కంచుకోటలా మార్చుకుని 91వేల ఓట్లతో రాష్ట్రంలోనే రెండవ అత్యధిక మెజారిటీతో నారా లోకేష్ గెలిచారని కొనియాడారు. విద్యా శాఖ మంత్రిగా మెగా డీఎస్సీతో 16,500 మంది ఉపాధ్యాయులను నియమించారని, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి కిట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం మొదలైన పథకాలతో విద్యా వ్యవస్థను కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ప్రస్తుతం కూడా ఆయన దావోస్ పర్యటనలో ఉన్నారని, గతంలో దావోస్ వెళ్దామంటే జనవరి నెలలో చలి ఎక్కువగా ఉంటుందని మానేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఎద్దేవా చేసారు. అనంతరం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో స్థానిక అంధుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రావులపాలెం,జొన్నాడ గౌతమీ నది ఇసుకలో నారా లోకేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఎమ్మెల్యే బండారు ఆధ్వర్యంలో శాండ్ ఆర్ట్ రూపొందించారు.

## పోలవరం పనులు భేష్

## 2027 జూన్ నాటికి ప్రాజెక్టు సిద్ధం!

**విదేశీ నిపుణుల బృందం కితాబు**

**విజయవాడ జనవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



**పోలవరం ప్రాజెక్టులో నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, తమ గత పర్యటనకు, ఇప్పటికీ ఎంతో పురోగతి కనిపిస్తోందని విదేశీ నిపుణుల బృందం తెలిపింది. గడిచిన మూడు నెలల్లో ప్రాజెక్టు పనుల్లో మంచి ప్రగతి ఉందని నిపుణులు హించ్‌బెర్గర్, డేవిడ్ బి పాల్, ఫ్రాంకో డి సిస్కోలు ప్రశంసించారు. 2026 జూన్ వరకు డయాఫ్రం వాల్ పూర్తి చేయలేమని అప్పట్లో బావర్ కంపెనీ ప్రతినిధులు చెప్పినప్పటకీ ఇప్పుడు ఫిబ్రవరి నాటికే డయాఫ్రం వాల్ పూర్తి కాబోతోందన్నారు. పోలవరం ప్రాజెక్టులో మూడు రోజుల సమీక్షల అనంతరం రాజమహేంద్రవరంలో పోలవరం ప్రాజెక్టు అథారిటీ కార్యాలయంలో నిపుణుల బృందం అధికారులతో సమావేశం నిర్వహించారు.**గత పర్యటన సందర్భంగా తాము ప్రస్తావించిన అంశాలు, అధికారులు తీసుకున్న చర్యలకు సంబంధించి సమీక్షించారు. గతంలో చేసిన సూచనలన్నీ దాదాపు పాటించారని వారు చెప్పారు. ప్రధాన డ్యాంలో వాడుతున్న ఇసుక, రాయి, క్లే తదితర మెటీరియల్ నాణ్యత బాగుందన్నారు. పోలవరం ప్రాజెక్టులో ప్రస్తుతం గ్యాప్– 1 ప్రధాన డ్యాం నిర్మాణానికి అవసరమైన ఆకృతులకు ఆమోదం ఉండగా గ్యాప్– 2 ప్రధాన డ్యాంకు సంబంధించి ఇసుక రీచ్‌లో 23 అడుగుల వరకు ఆకృతులకు ఆమోదం ఇప్పటికే ఇచ్చారు. ఇందుకు సంబంధించిన పనులు పూర్తయ్యేసరికి జూన్ వరకు సమయం పడుతుంది.

**అభిప్రాయాలు వారం రోజుల్లో తెలియజేస్తాం :**

గ్యాప్– 2 ప్రధాన డ్యాం బంకమన్ను రీచ్‌లో ఆకృతులకు సంబంధించిన అంశాలపై గడిచిన మూడు రోజులు కూలంకషంగా చర్చలు జరిపారు. ఆ ఆకృతులకు సంబంధించిన పేరామీటర్లు, క్లేరీచ్‌లో టాప్ స్థాయి ఎంతుండాలి, ఆకృతులకు సంబంధించి ఏయే సూత్రాలు పాటించాలి తదితర అంశాలపై చర్చలు జరిగాయి. ఈ ఆకృతులకు సంబంధించి సూత్రప్రాయంగా మౌఖికంగా విదేశీ నిపుణులు ఆమోదం తెలియజేశారు. వీటిపై లిఖితపూర్వకంగా తమ అభిప్రాయాలు వారం రోజుల్లో తెలియజేస్తామని డ్రాయింగ్‌లు కూడా త్వరగానే పూర్తి చేద్దామని విదేశీ నిపుణులు వెల్లడించారు.

**లక్ష్యాన్ని 2027 జూన్‌కు మార్పు:**

నాణ్యత నియంత్రణ, నాణ్యత మదింపు పరీక్షలు బాగా చేస్తున్నారని కితాబు ఇచ్చారు. ఈ పరీక్షలకు సంబంధించిన ఫలితాలను పక్కాగా డాక్యుమెంట్ చేయాలని నిపుణులు సూచించారు. పోలవరం ప్రాజెక్టును 2027 డిసెంబరుకు పూర్తి చేయాలని తమ గత పర్యటన సమయంలో ఉన్న లక్ష్యాన్ని తాజాగా ఈ లక్ష్యాన్ని 2027 జూన్‌కు మార్చారని అప్పటిలోగా పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేసే సామర్థ్యం ఉందని చెప్పారు. గ్రౌటింగు, క్లే కోర్‌కు సంబంధించి మరిన్ని నాణ్యత పరీక్షలు చేస్తే మంచిదని సూచించారు. అవి కీలక పనులని చెప్పిన బృందం మరిన్ని హోల్స్ చేసి మరిన్ని అధిక పరీక్షలు చేస్తే మంచిదని సలహా ఇచ్చారు. పోలవరం ప్రధాన డ్యాంలో బంక మన్ను ఉన్న ప్రాంతంలో 650 మీటర్ల మేర డయాఫ్రం వాల్‌కు అటూ, ఇటూ డీప్ సాయిల్ మిక్సింగ్ కోసం పైల్సు వేసి సిమెంటు, రసాయనాలతో గట్టి పర్చాలని గతంలో భావించారు. ప్రస్తుత చర్చల్లో ఆ అవసరం లేదని విదేశీ నిపుణులు అభిప్రాయపడ్డారు. స్పిల్ వేకు ఆనుకుని జి హిల్ ఉన్న ప్రాంతంలో ప్రధాన డ్యాం నిర్మాణం అవసరం లేదని విదేశీ నిపుణులు గతంలో అభిప్రాయపడ్డారు. అంతకుముందు ఎప్పుడో ఈ అంశాన్ని పరిశీలించి పరీక్షలు చేసి ఆ ప్రాంతంలోనూ నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందని తేల్చారు. ఇందుకు విదేశీ నిపుణులు అంగీకరించారు. భూకంపాలను తట్టుకునేలా చేపట్టాల్సిన నిర్మాణాల ఆకృతులపైనా అధ్యయనం చేసి వారంలో అభిప్రాయం వెల్లడిస్తామన్నారు.డ్యాం కుడి, ఎడమ గట్ల గట్టిదనం, కోత నివారణకు బ్రహ్మపుత్ర డ్యాంపై రూపొందించిన ఆకృతులు పరిశీలించాలని కేంద్ర జలసంఘం నిపుణులు సూచించారు. విదేశీ నిపుణులూ ఇదే తరహా డ్యాంలలో అనుసరించిన విధానాలు చేపట్టడమే మంచిదని అభిప్రాయపడ్డారు.

పోలవరంలో డాక్యుమెంటేషన్ మరింత పక్కాగా ఉండాలని సూచించారు. నాణ్యత నియంత్రణ పరీక్షలు ఎలా చేస్తున్నారు ఎన్ని సమయాల్లో చేస్తున్నారు నిర్దేశించుకున్న విధానాల ప్రకారమే చేస్తున్నారా అని విదేశీ నిపుణులు పరిశీలించారు.

## జగన్ పాదయాత్ర ఎవరి కోసం?

**ప్రజలకు సమాధానం చెప్పే ధైర్యం ఉందా?**
**-- ముత్యాల బాబ్జి సంచలన ప్రశ్నలు**
**రెండోసారి పాదయాత్ర పేరుతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం -- టీడీపీ విమర్శ**
**అమరావతి ధ్వంసం, పోలవరం నిర్లక్ష్యం, ఎస్సీ--ఎస్టీలకు అన్యాయం అన్నింటికీ ముందుగా జవాబు చెప్పాలి జిల్లా ప్రతినిధి**

**కొత్తపేట జనవరి 23( తెలుగు రాష్ట్రం)**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటిస్తున్న రెండోసారి పాదయాత్ర ఎవరి కోసమో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి డిమాండ్ చేశారు.

శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజల సొమ్మును దోచుకుని, రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి, ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను దేశవ్యాప్తంగా దిగజార్చిన వ్యక్తి ఇప్పుడు ఏ ముఖంతో పాదయాత్ర చేయబోతున్నారని ప్రశ్నించారు.

రాజధాని అమరావతిని పూర్తిగా సర్వనాశనం చేసి, ఉచితంగా భూములు ఇచ్చిన రైతులను జైళ్లకు పంపిన చరిత్ర జగన్ ప్రభుత్వానిదేనని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు పనులను అడ్డగించి, రాష్ట్రానికి తీరని నష్టం కలిగించిన బాధ్యత నుంచి తప్పించుకోలేరని స్పష్టం చేశారు. 2019--2024 మధ్య కాలంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను మళ్లించి, ఆయా కాలనీల అభివృద్ధిని ఆమడదూరంలో పెట్టిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనని ఆరోపించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీలకు రావాల్సిన 27 రకాల సంక్షేమ పథకాలను రద్దు చేసి, వారిని ఆర్థికంగా–సామాజికంగా వెనక్కి నెట్టిన ప్రభుత్వం ఇదేనని తెలిపారు. అలాగే, ఎస్సీల రక్షణ కోసం ఉన్న ఎస్సీ--ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ఎస్సీలపైనే ప్రయోగించిన ఏకైక ప్రభుత్వం వైసీపీ అని ముత్యాల బాబ్జి విమర్శించారు. రైతుల పొలం పాసుపుస్తకాలపై తన ఫోటో ముద్రించి రైతుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన చరిత్రను ప్రజలు మరచిపోలేరని అన్నారు. ఈ అన్ని అంశాలపై ముందుగా ప్రజలకు సమాధానం చెప్పే ధైర్యం జగన్ మోహన్ రెడ్డికి ఉందా? అని ప్రశ్నించారు. సమాధానం లేకుండా పాదయాత్ర చేస్తే అది ప్రజలను మరోసారి మోసం చేయడమేనని హెచ్చరించారు.

## విశాఖలో నకిలీ కరెన్సీ నోట్ల పట్టివేత

**విశాఖపట్నం జనవరి 23 ( తెలుగు రాష్ట్రం )**




విశాఖ రైల్వేస్టేషన్‌లో నకిలీ కరెన్సీ నోట్లను పోలీసులు పట్టుకున్నారు. విశాఖ జీఆర్‌పీ ఇన్స్‌పెక్టర్ ధనంజయనాయుడు ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్‌లో గురువారం సాధారణ తనిఖీలు చేపట్టగా.. ఇద్దరు యువకుల వద్ద నకిలీ నోట్లు గుర్తించారు. కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన సునీల్, ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన నితీశ్ కుమార్ వద్ద రూ.200 నకిలీ నోట్లను గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. నకిలీ నోట్ల విలువ రూ.3,32,200 అని పోలీసులు తెలిపారు.

4
అమలాపురం
జనవరి 24
శనివారం 2026

జనరల్ న్యూస్

https://epaper.teluguraastram.com

తెలుగురాష్ట్రం
దినపత్రిక

# మంత్రివర్యులు నారా లోకేష్ గారి జన్మదినం సందర్భంగా అమలాపురంలో మెగా రక్తదాన శిబిరం

## - ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు.



**అమలాపురం జనవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

రాష్ట్ర విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని, అమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఘనంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. తొలుత నారా లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ ను కట్ చేసిన ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ, అభివృద్ధి ప్రదాత, యువనేత లోకేష్ పుట్టినరోజున ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, యువత అధిక సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఐటీ, విద్యా రంగాల్లో అగ్రపథాన నిలవాలని ఆయన ఆకాంక్షించారు.హౌసింగ్ బోర్డు కాలనీలో జరిగిన ఈ శిబిరంలో సుమారు 50 మంది యువకులు, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని స్థానిక బుద్దల నాగరత్నం బ్లడ్ బ్యాంక్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, జనసేన, టీడీపీ శ్రేణులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.లోకేష్ జన్మదినం సందర్భంగా నియోజకవర్గవ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారి జన్మదినం సందర్భంగా విద్యార్థులకు 'ఆల్ ఇన్ వన్' స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు.





**అమలాపురం జనవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని, అమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు ఈరోజు బండారులంక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరియు అమలాపురం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి శ్రీ చెరుకూరి సాయిరామ్ గారి ఆర్థిక సహకారంతో అమలాపురం నియోజకవర్గంలోని సుమారు రెండువేల మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా ఎంతో ఉపయోగపడే 'ఆల్ ఇన్ వన్' స్టడీ మెటీరియల్?ను ఎమ్మెల్యే ఆనందరావు గారు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. విద్యాశాఖ మంత్రిగా లోకేష్ గారు రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని, వారి స్ఫూర్తితోనే విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ చిన్న ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. సొంత నిధులతో ముందుకు వచ్చి విద్యార్థులకు అండగా నిలిచిన చెరుకూరి సాయిరామ్ గారిని ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా అభినందించారు.పదో తరగతి విద్యార్థులకు కీలకమైన సబ్జెక్టుల మెటీరియల్ పంపిణీలో విద్యార్థులు కష్టపడి చదివి నియోజకవర్గానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు మరియు తెలుగు యువత ప్రతినిధులు పాల్గొన్నారు.





# బండారులంకలో పేదలకు వస్త్రదానం చేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు.



**అమలాపురం జనవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** రాష్ట్ర విద్యా, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ గారి పుట్టినరోజు సందర్భంగా బండారులంక గ్రామంలోని పలువురు నిరుపేద కుటుంబాలకు మరియు వృద్ధులకు గ్రామస్థులు సమకూర్చిన కొత్త దుస్తుల పంపిణీని చేసిన అమలాపురం శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు.లోకేష్ గారి జన్మదినం సందర్భంగా గ్రామస్థుల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్న పార్టీ శ్రేణులుఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు గారు మాట్లాడుతూ.. లోకేష్ గారి పుట్టినరోజున ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో తృప్తిని ఇస్తుందన్నారు. రాష్ట్రంలో విద్యా, ఐటీ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తూ, యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్న లోకేష్ గారు నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పేదరిక నిర్మూలన దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, నిరుపేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే తమ ధ్యేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, జనసేన-టీడీపీ కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.









# లోకేష్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల







**అమలాపురం జనవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** రాష్ట్ర విద్యా, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి పుట్టినరోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రిలోని గర్భిణీలు, బాలింతలు మరియు ఇతర రోగులకు పోషకాహారంతో కూడిన పండ్లు, పాలు పంపిణీ చేసిన అమలాపురం శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ప్రతి వార్డును సందర్శించి, రోగులతో ముఖాముఖి మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే ఆనందరావు గారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరంతరం ప్రజాక్షేమం కోరుకునే మన యువనేత నారా లోకేష్ గారి పుట్టినరోజున ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. లోకేష్ గారి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ఆయన నిండు నూరేళ్లూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించి, వారికి మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో పాటు కూటమి నాయకులు, జనసేన-టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

## -భీమనపల్లిలో విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు గారు





**భీమనపలి జనవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** రాష్ట్ర విద్యా, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని, ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేసే కార్యక్రమం ఘనంగా జరిగింది.రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి శ్రీ చెరుకూరి సాయిరామ్ గారి ఉదారతతో, వారి సొంత ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఈ స్టడీ మెటీరియల్?ను అమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు విద్యార్థులకు అందజేశారు.రాబోయే పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో ఈ నాణ్యమైన స్టడీ మెటీరియల్?ను ఎమ్మెల్యే ఆనందరావు గారు పంపిణీ చేశారు. విద్యాశాఖ మంత్రిగా లోకేష్ గారు విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న సంస్కరణలకు అనుగుణంగా, నియోజకవర్గంలోని విద్యార్థులకు అండగా నిలవడం సంతోషకరమని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఆర్థికంగా సహకరించిన తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకూరి సాయిరామ్ గారిని ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ గారి జన్మదినం సందర్భంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం శుభపరిణామం. విద్యార్థులే రేపటి దేశ పౌరులు. వారు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నదే మా లక్ష్యం. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా మేము నిరంతరం కృషి చేస్తాం.”ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు, తెలుగు యువత ప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# చిరు వ్యాపారులకు ఆర్థిక భరోసాగా కూటమి ప్రభుత్వం

## - 338 మంది లబ్ధిదారులకు 73 లక్షల రూపాయల రుణాల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు





**అమలాపురం** ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి పథకం ద్వారా అమలాపురం పట్టణంలోని వీధి వ్యాపారస్తులు 338 మంది లబ్ధిదారులకు మంజూరు చేసిన 73 లక్షల రూపాయల రుణాల చెక్కును అమలాపురం శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు గారు మాట్లాడుతూ.. చిన్న వ్యాపారస్తులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి లక్ష్యమని పేర్కొన్నారు. పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారుల దగ్గరకు వెళ్లకుండా, ప్రభుత్వం అందిస్తున్న ఈ వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం పేద మరియు మధ్యతరగతి వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత లోకేష్ దే

## -తెదేపా నియోజక ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు









**తాడేపల్లిగూడెం, జనవరి23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లిఖార్జున రావు (బాబ్జి) ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక 10వ వార్డులో కొలువైన బలుసులమ్మ తల్లి అమ్మవారి ఆలయంలోను, 2వ వార్డులో కొలువైన గాయత్రీ తల్లి అమ్మవారి గుడిలోను, 17వ వార్డులో వేంచేసియున్న విశ్వదుర్గేశ్వరి అమ్మవారి ఆలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీచేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సర్వమత ప్రార్థనా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు. పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. పడాల వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వలవల బాబ్జి మాట్లాడుతూ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత లోకేష్ కే దక్కుతుందని కొనియాడారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున కంపెనీలు, పెట్టుబడులు తీసుకొచ్చి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని తెలిపారు. ఐటీ సంస్థల స్థాపనకు లోకేష్ నిరంతరం శ్రమిస్తున్నారని ప్రశంసించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసి 93 వేల అత్యదిక మెజార్టీతో గెలిచి లోకేష్ చరిత్ర సృష్టించారని కొనియాడారు. పడాల వృద్ధాశ్రమంలో లిఫ్ట్ ఏర్పాటుకు రూ లక్ష రూపాయలు ఇస్తానని బాబ్జి ప్రకటించారు. వృద్ధులకు స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆకాశపు స్వామి, గొర్రెల శ్రీధర్, దాసరి అప్పన్న, సబ్బిసు కృష్ణమోహన్, గంధం సతీష్, పాతూరి రాంప్రసాద్ చౌదరి, ముప్పిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ జన్మదిన సందర్భంగా చీరలు పంపిణీ



**కాకినాడ, జనవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** రాష్ట్ర మంత్రి, టీడీపీ యువనేత నారా లోకేష్ జన్మదినం సందర్భంగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పేదలకు చీరలు, పండ్లను పంచారు. శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నగర టీడీపీ, జిల్లా టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ రాష్ట్రానికి చేస్తున్న కృషిని వివరించారు. రాష్ట్రంలో పార్టీ క్లిష్ట సమయంలో లోకేష్ చేసిన పాదయాత్ర ఎంతగానో మేల్కొలిపిందని కొనియాడారు. లోకేష్ జన్మదిన సందర్భంగా ఆయన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కరి పద్మశ్రీ, ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు), మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, టీడీపీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, తుమ్మల సునీత, బత్తుల భవాని, వనపర్తి బద్రి, బచ్చు శేఖర్, అద్దెపల్లి గంగరాజు, చింతా పేర్రాజు ఎండి జిలాని తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస బాబా ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ రాష్ట్రానికి చేస్తున్న సేవలను ఆయన సభకు వివరించారు. ఈ కార్యక్రమంలో నురుకుర్తి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఏసుదాసు, కొండా వినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ గారి జన్మదినం సందర్భంగా బండారులంకలో పేదలకు వస్త్రదానం చేసిన ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు.

**అమలాపురం జనవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** రాష్ట్ర విద్యా, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ గారి పుట్టినరోజు సందర్భంగా బండారులంక గ్రామంలోని పలువురు నిరుపేద కుటుంబాలకు మరియు వృద్ధులకు గ్రామస్థులు సమకూర్చిన కొత్త దుస్తుల పంపిణీని చేసిన అమలాపురం శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు.లోకేష్ గారి జన్మదినం సందర్భంగా గ్రామస్థుల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్న పార్టీ శ్రేణులుఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు గారు మాట్లాడుతూ.. లోకేష్ గారి పుట్టినరోజున ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో తృప్తిని ఇస్తుందన్నారు. రాష్ట్రంలో విద్యా, ఐటీ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తూ, యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్న లోకేష్ గారు నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పేదరిక నిర్మూలన దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, నిరుపేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే తమ ధ్యేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, జనసేన-టీడీపీ కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.







# చిరు వ్యాపారులకు ఆర్థిక భరోసాగా కూటమి ప్రభుత్వం

**- 338 మంది లబ్ధిదారులకు 73 లక్షల రూపాయల రుణాల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు**




**అమలాపురం** ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి పథకం ద్వారా అమలాపురం పట్టణంలోని వీధి వ్యాపారస్తులు 338 మంది లబ్ధిదారులకు మంజూరు చేసిన 73 లక్షల రూపాయల రుణాల చెక్కును అమలాపురం శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు గారు మాట్లాడుతూ.. చిన్న వ్యాపారస్తులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి లక్ష్యమని పేర్కొన్నారు. పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారుల దగ్గరకు వెళ్లకుండా, ప్రభుత్వం అందిస్తున్న ఈ వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం పేద మరియు మధ్యతరగతి వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# యువనాయకులు మంత్రివర్యులు నారా లోకేష్ గారి జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు





**అమలాపురం జనవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** రాష్ట్ర విద్యా, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి పుట్టినరోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రిలోని గర్భిణీలు, బాలింతలు మరియు ఇతర రోగులకు పోషకాహారంతో కూడిన పండ్లు, పాలు పంపిణీ చేసిన అమలాపురం శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ప్రతి వార్డును సందర్శించి, రోగులతో ముఖాముఖి మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే ఆనందరావు గారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరంతరం ప్రజాక్షేమం కోరుకునే మన యువనేత నారా లోకేష్ గారి పుట్టినరోజున ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. లోకేష్ గారి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ఆయన నిండు నూరేళ్లూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించి, వారికి మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో పాటు కూటమి నాయకులు, జనసేన-టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత లోకేష్ దే

**-తెదేపా నియోజక ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు**






**తాడేపల్లిగూడెం, జనవరి23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లిఖార్జున రావు (బాబ్జి) ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక 10వ వార్డులో కొలువైన బలుసులమ్మ తల్లి అమ్మవారి ఆలయంలోను, 2వ వార్డులో కొలువైన గాయత్రీ తల్లి అమ్మవారి గుడిలోను, 17వ వార్డులో వేంచేసియున్న విశ్వదుర్గేశ్వరి అమ్మవారి ఆలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీచేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సర్వమత ప్రార్థనా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు. పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. పడాల వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వలవల బాబ్జి మాట్లాడుతూ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత లోకేష్ కే దక్కుతుందని కొనియాడారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున కంపెనీలు, పెట్టుబడులు తీసుకొచ్చి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని తెలిపారు. ఐటీ సంస్థల స్థాపనకు లోకేష్ నిరంతరం శ్రమిస్తున్నారని ప్రశంసించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసి 93 వేల అత్యదిక మెజార్టీతో గెలిచి లోకేష్ చరిత్ర సృష్టించారని కొనియాడారు. పడాల వృద్ధాశ్రమంలో లిఫ్ట్ ఏర్పాటుకు రూ లక్ష రూపాయలు ఇస్తానని బాబ్జి ప్రకటించారు. వృద్ధులకు స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆకాశపు స్వామి, గొర్రెల శ్రీధర్, దాసరి అప్పన్న, సబ్మిీసు కృష్ణమోహన్, గంధం సతీష్, పాతూరి రాంప్రసాద్ చౌదరి, ముప్పిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ జన్మదిన సందర్భంగా చీరలు పంపిణీ



**కాకినాడ, జనవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** రాష్ట్ర మంత్రి, టీడీపీ యువనేత నారా లోకేష్ జన్మదినం సందర్భంగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పేదలకు చీరలు, పండ్లను పంచారు. శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నగర టీడీపీ, జిల్లా టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ రాష్ట్రానికి చేస్తున్న కృషిని వివరించారు. రాష్ట్రంలో పార్టీ క్లిష్ట సమయంలో లోకేష్ చేసిన పాదయాత్ర ఎంతగానో మేల్కొలిపిందని కొనియాడారు. లోకేష్ జన్మదిన సందర్భంగా ఆయన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కరి పద్మశ్రీ, ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు), మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, టీడీపీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, తుమ్మల సునీత, బత్తుల భవాని, వనపర్తి బద్రి, బచ్చు శేఖర్, అద్దెపల్లి గంగరాజు, చింతా పేర్రాజు ఎండి జిలాని తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస బాబా ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ రాష్ట్రానికి చేస్తున్న సేవలను ఆయన సభకు వివరించారు. ఈ కార్యక్రమంలో నురుకుర్తి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఏసుదాసు, కొండా వినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యా, ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీనారా లోకేష్ గారి జన్మదిన వేడుకలు

**-భీమనపల్లిలో విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు గారు**





**భీమనపలి జనవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** రాష్ట్ర విద్యా, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని, ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేసే కార్యక్రమం ఘనంగా జరిగింది.రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి శ్రీ చెరుకూరి సాయిరామ్ గారి ఉదారతతో, వారి సొంత ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఈ స్టడీ మెటీరియల్?ను అమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు విద్యార్థులకు అందజేశారు.రాబోయే పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో ఈ నాణ్యమైన స్టడీ మెటీరియల్?ను ఎమ్మెల్యే ఆనందరావు గారు పంపిణీ చేశారు. విద్యాశాఖ మంత్రిగా లోకేష్ గారు విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న సంస్కరణలకు అనుగుణంగా, నియోజకవర్గంలోని విద్యార్థులకు అండగా నిలవడం సంతోషకరమని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఆర్థికంగా సహకరించిన తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకూరి సాయిరామ్ గారిని ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ గారి జన్మదినం సందర్భంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం శుభపరిణామం. విద్యార్థులే రేపటి దేశ పౌరులు. వారు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నదే మా లక్ష్యం. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా మేము నిరంతరం కృషి చేస్తాం."ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు, తెలుగు యువత ప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కొండబాబు ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు



**కాకినాడ, జనవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు మంత్రి నారా లోకేష్ అని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య ఐటీ శాఖ మంత్రి లోకేష్ జన్మదిన సందర్భంగా అయన ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేకు కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు అందజేశారు. అనంతరం నాయకులు చిక్కల రామచంద్రరావు, వనమాడి కొండబాబు చేతుల మీదుగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. గాంధీనగర్ మున్సిపల్ స్కూల్ నందు పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్లాంక్స్ ను అందజేశారు. 41 వ డివిజన్ సానిటరీ వర్కర్స్ కు సానిటరీ యూనిఫార్మ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లోకేష్ అతి చిన్న వయసులోనే రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మంచి క్రమశిక్షణ కలిగిన నాయకుడని అన్నారు. విద్యా వ్యవస్థలో అనేక మార్పులను తీసుకొచ్చి విద్యారంగాన్ని చక్కగా నడిపిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థికి తల్లికి వందనం ద్వారా 15 వేల రూపాయలు అందించి మంచి ఫలితాలను తీసుకొస్తున్నారని, ఆయన మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత 16 వేల టీచర్ పోస్టులు నియామకం చేసి ఒక చరిత్ర సృష్టించాడని తెలిపారు. ఐటీ మంత్రిగా ప్రపంచ దేశాల పారిశ్రామికవేత్తలను ఆకట్టుకుని లక్షలాది కోట్ల రూపాయలు పెట్టుబడులుగా తీసుకురావడంలో లోకేష్ బాబు సఫలీకృతం అయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, పెంకే శ్రీనివాస్ బాబా, గ్రంధి నారాయణరావు, వనపర్తి బద్రి, బచ్చు శేఖర్, తుమ్మల రమేష్, ఎస్ కె రహీమ్, గదుల సాయిబాబా, పలివెల రవి అనంత కుమార్, మైలపిల్లి విద్యాసాగర్, కోపనాతి నాగ కుమారి, తుమ్మల సునీత, ఒమ్మి బాలాజీ, తాజుద్దీన్, చింతలపూడి రవి, చింతా పేర్రాజు, పంతాడి రాజు, ఏవిడి మెంతారావు, గాది శివరామకృష్ణ, బలసాడి రంగారావు, బంగారు సత్యనారాయణ, మల్లాడి గంగాధరం, కోళ్ళు కుమారి, వడిసెల దాలమ్మ, పిర్ల లక్ష్మీ ప్రసన్న, నల్లూరి తులసి, ముత్యాల రాణి, మూగు చిన్ని, నేమాని సత్యనారాయణ, నులుకుర్తి మోహన్, సికోటి అప్పలకొండ, చోడిపిల్లి ప్రేమ్, మూగు రాజు, అంగాడి దుర్గారావు, బూడి ప్రకాష్, గెడ్డం పూర్ణచంద్రశేఖర్, పాలిక నాని, గుత్తుల రమణ, కోడూరు పెద్ద, రెడ్డనం సత్తిబాబు, బలరామ్, పొంగా బుజ్జి, గంజి గోపి, నల్లూరి శ్రీనివాస్, గుమ్మల్ల చిన్న, ఎరుపిల్లి సత్తిబాబు, బొల్లుజు ఉమా, తిరిది ఎల్లయ్యమ్మ, రాజేశ్వరి, లోవలక్ష్మి, జగదాంబ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# శీలం ఆధ్వర్యంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు



**టి. నరసాపురం, జనవరి 23 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా వెలగపాడు పంచాయితీ వీరభద్రవరం గ్రామంలో ఎంపి యుపి స్కూల్ నందు టిడిపి రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు, మల్లుకుంట సొసైటీ చైర్ పర్సన్ సాయి వినయ్ చేతుల మీదగా పిల్లలకు బుక్స్, పెన్నులు, పెన్సిల్ అందజేశారు. ఈ సందర్బంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మంచి భవిష్యత్తు ఉండాలంటే చదువుతోనే సాధ్యమవుతుందని అన్నారు. మీరు మంచి నడవకలో ఉండాలంటే తల్లిదండ్రులు, పెద్దలను గౌరవిస్తూ, విద్యాబుద్ధులు నేర్పే గురువులు చెప్పిన మాటలు వింటూ మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నైనారపు జలపాలు, జానుబోయిన భాష, చింతపల్లి సిద్ధిరాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఎస్‌సీ అర్జున్ ఆన్ డ్యూటీ సర్!



**విశాఖపట్నం, జనవరి 23 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

రైల్వేలో మొదటిసారి విశాఖ రైల్వే స్టేషన్‌లో 'రోబో కాప్'ను విధుల్లోకి తీసుకున్నారు. దీన్ని గురువారం ఆర్పీఎఫ్ ఐజీ అలోక్ బోహ్రా, డీఆర్ఎం లలిత్‌బోహ్రా ఆవిష్కరించారు. 'ఏఐ, ఐఓటీ సాంకేతికత ఉన్న ఈ రోబో స్టేషన్‌లో నిత్యం పహారా కాస్తూ అనుమానితులను గుర్తిస్తుంది. తరచూ దొంగతనాలకు పాల్పడేవారి చిత్రాలు తీసి విశ్లేషించి వారిని గుర్తించడంలో సహాయపడుతుంది. రద్దీ పెరిగితే ప్రయాణికులను అప్రమత్తం చేస్తుంది' అని అధికారులు వివరించారు. విశాఖకు చెందిన ఓ కంపెనీ తయారు చేసిన ఈ రోబోకు రైల్వే పోలీసులు 'ఏఎస్‌సీ అర్జున్' అని పేరు పెట్టారు. డివిజనల్ సెక్యూరిటీ కమాండెంట్ ఏకేదుబే తదితరులు పాల్గొన్నారు.



# కార్యదక్షుడు నారా లోకేష్

## -ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం, జనవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**





రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కార్యదక్షిత కలిగిన యువ నాయకుడని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను స్థానిక క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడానికి లోకేష్ ప్రశంసనీయమైన కృషి చేస్తున్నారని కొనియాడారు. విదేశీ పెట్టుబడులను ఆకర్షించి రాష్ట్రంలో ప్రముఖ కంపెనీలు ఏర్పాటయ్యేలా లోకేష్ పని చేస్తున్నారని ప్రశంసల జల్లు కురిపించారు. ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని రాష్ట్రానికి తీసుకురావటంలో లోకేష్ చక్కని కృషి చేస్తున్నారన్నారు. లోకేష్ స్ఫూర్తితో జనసేన, టిడిపి, బిజెపి శ్రేణులు సమిష్టిగా ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేయాలని వివరించారు. జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకు కట్ చేసి లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆటో డ్రైవర్లకు దుస్తులు, తోట రాజా ఆధ్వర్యంలో పోలీస్ ఐలాండ్ కూడలిలో పేదలకు అన్నదానం, కార్యక్రమాన్ని చేపట్టారు, దినేష్ యాదవ్ ఆధ్వర్యంలో బలుసులమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మహిళలకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జి ఈటకోట తాతాజీ, తోట రాజా, నీలపాల దినేష్, పాలూరి వెంకటేశ్వరరావు, కాళ్ల గోపికృష్ణ, చాపల రమేష్, గొర్రెల శ్రీధర్, మద్దిపాటి ధర్మేంద్ర, చెరుకూరి సోమశేఖర్, వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, కిలపర్తి వెంకటరావు, మద్దాల మణికుమార్, నీలం సురేష్, కట్టుబోయిన వెంకటలక్ష్మి, దాట్ల జగన్నాథరాజు, నడపన అచ్యుతం, వాడపల్లి సుబ్బరాజు, దాగరపు శ్రీను, దారపు రెడ్డి శ్రీను, ముత్యాల పండు, మట్ట రామకృష్ణ, సూరపు శ్రీను, పేతినగిరి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం



**జగ్గయ్యపేట, జనవరి 23 (తెలుగురాష్ట్రం విలేకరి):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని ఉక్కు కళా వేదికలో రక్తదాన శిబిరాన్ని కేడీసీసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సంయుక్తంగా ప్రారంభించి, స్వచ్ఛందంగా రక్తదానం చేసిన దాతలను అభినందించారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తనయుడు శ్రీరాం కృష్ణ పవన్ (కిట్టు బాబు) తండ్రి బాటలోనే రక్తదానం చేస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలిచాడు. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య కళాశాల విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పటి నుంచి స్వయంగా రక్తదానం చేస్తూ, రక్త దానాన్ని ప్రోత్సహిస్తూ అవసరమైన వారికి రక్తం అందించి, ఎందరినో ప్రాణాపాయం నుంచి రక్షించారు. రక్తదానం పట్ల యువత ఆసక్తి చెప్పేందుకు విశేషంగా కృషి చేశారు. ఆయన స్వయంగా 60 సార్లకు పైగా రక్త దానం చేసి రక్తదాన ఆవశ్యకతను ఆచరించి ఆదర్శంగా నిలిచారు. ఆయన తనయుడు కృష్ణ పవన్ (కిట్టు) రక్త దానం చేస్తూ, రక్త దాతలను ప్రోత్సహిస్తున్నారు. తాను కూడా మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా జగ్గయ్యపేటలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముచ్చటగా మూడోసారి రక్తదానం చేసి అందరి అభిమాన పాత్రుడయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య, యువ నాయకులు శ్రీరాం చిన్నబాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్లు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మంత్రివర్యులు నారా లోకేష్ గారి జన్మదినం సందర్భంగా అమలాపురంలో భారీ సేవా యజ్ఞం

## -168 మంది లబ్ధిదారులకు రూ. 1 కోటి 5 లక్షల విలువైన రికార్డు స్థాయిలో ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు

















**అమలాపురం జనవరి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి జన్మదిన వేడుకలను సందర్భంగా , అమలాపురం శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు శుక్రవారం రికార్డు స్థాయిలో ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) చెక్కులను పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న 168 మంది లబ్ధిదారులకు సుమారు 1 కోటి 5 లక్షల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు గారు మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యం పట్ల మన కూటమి ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో ఉందో ఈ కార్యక్రమమే నిదర్శనమన్నారు. "మంత్రి నారా లోకేష్ గారు తన పుట్టినరోజున ఆడంబరాలకు దూరంగా ఉండి, ప్రజలకు మేలు చేసే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వారి ఆదేశాల మేరకు, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఈరోజు కోటి రూపాయల విలువైన వైద్య సహాయాన్ని అందించడం ఎంతో సంతృప్తిని ఇస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినా, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పెండింగ్?లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించి, అత్యంత వేగంగా ఈ చెక్కులను మంజూరు చేయించినందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, మంత్రి శ్రీ నారా లోకేష్ గారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు



తెలియజేశారు. 168 మంది లబ్ధిదారులకు ఒకే వేదికపై రూ. 1 కోటి 5 లక్షల విలువైన చెక్కుల పంపిణీ. ఆపద కాలంలో వైద్య ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు భారీ ఊరట. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు మరియు కూటమి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.













తెలుగురాష్ట్రం దినపత్రిక

# మెగా ఫ్యాన్స్‌కు ట్రీట్..

## 'శశిరేఖ' వీడియో సాంగ్ చూశారా?




మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటించిన బ్లాక్?బస్టర్ చిత్రం 'మన శంకరవరప్రసాద్? గారు' నుంచి ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'శశిరేఖ' ఫుల్ వీడియో సాంగ్?ను చిత్ర బృందం విడుదల చేసింది. సంక్రాంతికి వచ్చి బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించిన ఈ సినిమా నుంచి విడుదలైన ఈ మెలోడీ సాంగ్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ పాటలో మెగాస్టార్ చిరంజీవి, లేడీ సూపర్ స్టార్ నయనతార మధ్య కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం, అనంత శ్రీరామ్ రాసిన సాహిత్యం పాటకు ప్రాణం పోశాయి. భీమ్స్, మధుప్రియ ఆలపించిన ఈ గీతానికి భాను మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా ప్రదర్శితమవుతున్న నేపథ్యంలో ఈ ఫుల్ వీడియో సాంగ్ విడుదల మెగా అభిమానులకు మంచి ట్రీట్ అని చెప్పాలి.

# ఎట్టకేలకు విడుదలవుతున్న అనుపమ పరమేశ్వరన్ 'లాక్ డౌన్'




యువ కథానాయిక అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన ఎమోషనల్ డ్రామా 'లాక్?డౌన్' విడుదలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఏఆర్ జీవా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం జనవరి 30న థియేటర్లలో విడుదల కానుందని నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు "ప్రతి విరామానికి ఒక అర్థం ఉంటుంది.. జనవరి 30న లాక్?డౌన్ చిత్రం థియేటర్లలోకి వస్తోంది" అంటూ చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. వాస్తవానికి ఈ సినిమా గత ఏడాది డిసెంబర్ 5నే విడుదల కావాల్సి ఉండగా, చెన్నైతో పాటు తమిళనాడులోని పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలు, 'దిత్వా' తుపాను ప్రభావం కారణంగా వాయిదా పడింది. ఆ తర్వాత డిసెంబర్ 12న విడుదల చేయాలని భావించినప్పటికీ, అనివార్య కారణాల వల్ల అది కూడా సాధ్యపడలేదు. ప్రేక్షకుల భద్రత తమకు ముఖ్యమని పేర్కొంటూ అప్పట్లో లైకా సంస్థ సినిమాను వాయిదా వేసింది. ప్రస్తుతం పరిస్థితులు అనుకూలించడంతో ఈ నెలాఖరున సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంలో అనుపమ 'అనిత' అనే పాత్రలో కనిపిస్తుంది. కరోనా లాక్?డౌన్ సమయంలో ఇంట్లో ఇబ్బందులు పడుతూ, బయట అప్పుల కోసం ప్రయత్నించే ఓ యువతి కథగా ట్రైలర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. చార్లీ, నిరోషా, లివింగ్?స్టన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఎన?ర్ రఘునందన్, సిద్ధార్థ్ విపిన్ సంగీతం అందించగా, ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు ఇప్పటికే 'యూ/ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. లేడీ ఓరియెంటెడ్ కథాంశంతో వస్తున్న ఈ చిత్రంపై మంచి అంచనాలు నెలకొన్నాయి.

# ఏకంగా 9 గంటల పాటు డబ్బింగ్ చెప్పిన కీర్తి సురేశ



జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ నటి కీర్తి సురేశ్ తన డెడికేషన్?తో మరోసారి అభిమానులను ఆకట్టుకుంది. తాజాగా ఒక సినిమా కోసం ఏకంగా 9 గంటల పాటు డబ్బింగ్ చెప్పినట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. డబ్బింగ్ స్టూడియోలో కాస్త అలసిపోయినట్లుగా ఉన్న ఫొటోను తన ఇన్?స్టాగ్రామ్ స్టోరీలో పంచుకుంటూ.. "9 గంటల డబ్బింగ్ తర్వాత నా పరిస్థితి ఇది" అని పేర్కొంది. ఈ పోస్ట్ ఆమె పని పట్ల చూపే నిబద్ధతను తెలియజేస్తోంది. తన పాత్రలకు తానే సొంతంగా డబ్బింగ్ చెప్పుకోవడం కీర్తి సురేశ్ ప్రత్యేకత. 'మహానటి' చిత్రంలో సావిత్రి పాత్రకు తమిళం, తెలుగు భాషల్లో ఆమె చెప్పిన డబ్బింగ్ సినిమాకు ప్రాణం పోసి, జాతీయ అవార్డును సాధించిపెట్టింది. ఇటీవల వచ్చిన 'కల్కి 2898 ఏడీ'లో 'బుజ్జి' అనే ఏఐ క్యారెక్టర్?కు ఏకంగా 5 భాషల్లో వాయిస్ అందించి తన విలక్షణతను చాటుకుంది. ఆమె వాయిస్ మాడ్యులేషన్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రస్తుతం కీర్తి సురేశ్ చేతిలో పలు భాషల్లో భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. తెలుగులో విజయ్ దేవరకొండ సరసన 'రౌడీ జనార్ధన' చిత్రంలో నటిస్తోంది. తమిళంలో ఓ సినిమాలో లాయర్ పాత్ర పోషిస్తుండగా, హిందీలో 'అక్కా' అనే రివెంజ్ థ్రిల్లర్ సిరీస్?లో కనిపించనుంది. ఇక మలయాళంలో నటిస్తున్న 'తొట్టం' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇది యాక్షన్ అడ్వెంచర్?గా తెరకెక్కుతుండగా, ఇందులో కీర్తి మునుపెన్నడూ చూడని యాక్షన్ అవతార్?లో కనిపించనుందని సమాచారం. 'ది రైడ్' వంటి అంతర్జాతీయ యాక్షన్ చిత్రాలకు పనిచేసిన వీ యాక్షన్ డిజైన్ టీమ్ ఈ చిత్రానికి స్టంట్స్ అందిస్తుండటం విశేషం. 'యానిమల్' ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ దీనికి సంగీతం సమకూరుస్తున్నారు.

# నో' అనగలిగితేనే నిజమైన శక్తి.. ఐశ్వర్యరాయ్



'నో' అనగలిగితేనే నిజమైన శక్తి..' అంటున్నారు ఐశ్వర్యరాయ్. మహిళల ఆత్మవిశ్వాసంపై విస్తృత చర్చ నడుస్తున్న ప్రస్తుత సమయంలో ఐశ్వర్యరారు ఓ ఇంటర్వ్యూలో ఈ విషయంపై మాట్లాడారు. 'మహిళలకు ఉన్న అతిపెద్ద ఆయుధం వారి గొంతుకే' అని ఆమె స్పష్టంగా పేర్కొన్నారు. నచ్చని విషయం ఎదురైనప్పుడు నిర్మొహమాటంగా 'నో' చెప్పగలగడమే నిజమైన ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని ఆమె అభిప్రాయపడ్డారు. ఓపెన్?గా తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచినప్పుడే మహిళల్లోని శక్తి, సామర్థ్యాలు బయటకు వస్తాయని ఆమె అన్నారు. విజయాలను ఎంత ఆనందంగా స్వీకరిస్తామో, వైఫల్యాలను కూడా అంతే ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. మన విలువలకు విరుద్ధంగా ఉన్న వాటిని తిరస్కరించడం తప్పు కాదని, అవసరమైన చోట 'నో' చెప్పడం వల్ల ఆత్మగౌరవం మరింత పెరుగుతుందని ఆమె తెలిపారు. అలా చేయడం ద్వారా మానసికంగా ప్రశాంతత లభిస్తుందని మానసిక నిపుణులు కూడా స్పష్టంగా చెబుతున్నారని గుర్తు చేశారు.

# 37 ఏళ్ల తర్వాత హమ్ మేన్ షాహెన్ షా కౌన్..




రజనీకాంత్ నటించిన బాలీవుడ్ సినిమా దాదాపు నలభై ఏళ్ల తర్వాత విడుదల కానుంది. 1989లోనే షూటింగ్ పూర్తి చేసుకున్న 'హమ్? మేన్ షాహెన్ షా కౌన్' మూవీ ఎట్టకేలకు థియేటర్లలోకి రానుంది. ఈ మూవీలో చాలామంది ప్రధాన నటీనటులు కలిసి నటించారు. ఒకప్పుడు హిందీ సినిమాను ఏలిన టాప్? నటులంతా ఈ మూవీ కోసం భాగమయ్యారు. ఈ చిత్రాన్ని నిర్మాత రాజా రారు ఆరోజుల్లోనే భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ఇందులో రజనీకాంత్, శత్రుఘ్న సిన్హా, హేమా మాలిని, అనితా రాజ్, ప్రేమ్ చోప్రా, శరత్ సక్సేనా వంటి స్టార్లు నటించారు. వీరితోపాటుగా కీర్తిశేషులైన అమ్రిష్ పూరి, జగదీప్ కూడా కనిపిస్తారు. దర్శకత్వం వహించిన హర్మేష్ మల్హోత్రా కూడా చనిపోయారు. ఈ ప్రాజెక్ట్ కోసం పనిచేసిన చాలామంది నటులు, టెక్నీషియన్స్ కొందరు మరణించారు. ఈ మూవీ కోసం దేశంలోనే పేరుపొందిన టీమ్ పనిచేసింది. సంగీతం లక్ష్మీకాంత్--ప్యారేలాల్‌లు అందించారు. డైలాగులు సలీం-ఫైజ్ రాశారు. కొరియోగ్రఫీని సరోజ్ ఖాన్ ఇచ్చారు. రాజా రాయ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఈ సినిమా తెరకెక్కింది. సహ నిర్మాతలుగా అస్లాం మిర్జా, షబానా మిర్జా వ్యవహరించారు. వ్యక్తిగత కారణాలతో సినిమా విడుదల ఆపామనీ, త్వరలోనే విడుదలకు ఏర్పాట్లు చేస్తున్నామని నిర్మాత రాజా రాయ్ వెల్లడించారు. ఈ మూవీకి ఇప్పటి టెక్నాలజీని ఉపయోగించినట్లు అస్లాం మిర్జా పేర్కొన్నారు. పిక్చర్ నాణ్యతతో పాటు సౌండ్ కోసం ఏఐ టెక్నాలజీని ఉపయోగించినట్లు వివరించారు.

# చరణ్ 'పెద్ది'లో మృణాల్ స్పెషల్ సాంగ్



'సీతా రామం' సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న నటి మృణాల్ ఠాకూర్, ఇప్పుడు ఓ భారీ చిత్రంలో ప్రత్యేక గీతంలో అలరించనున్నారనే వార్తలు ఫిల్మ్?నగర్?లో చక్కర్లు కొడుతున్నాయి. మెగా పవర్?స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'పెద్ది'లో ఆమె ఓ ఐటెం సాంగ్?లో నటించనున్నట్లు తెలుస్తోంది. ఈ పాట కోసం చిత్ర నిర్మాతలు ఇప్పటికే మృణాల్?ను సంప్రదించారని, ఇది ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ కావడంతో ఆమె వెంటనే అంగీకరించినట్లు సమాచారం. ఈ ప్రత్యేక గీతాన్ని భారీ హంగులతో, అద్భుతమైన సెట్?లో చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పాట కోసం సంగీత ద?ర్శ?కుడు ఏ.ఆర్. రెహమాన్ ఇప్పటికే ఓ హుషారైన ట్యూన్?ను సిద్ధం చేశారని ఇండస్ట్రీ వర్గాలు చెప్పుకుంటున్నాయి. ఇటీవలి కాలంలో అగ్ర కథానాయికలు ప్రత్యేక గీతాల్లో నటించడం ఒక ట్రెండ్?గా మారింది. తక్కువ రోజుల కాల్షీట్లకు భారీ పారితోషికం లభించడంతో పాటు, యువతలో ఇలాంటి పాటలకు ఉన్న క్రేజ్ దృష్ట్యా స్టార్ హీరోయిన్లు ఐటెం సాంగ్స్?కు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం మృణాల్ హిందీ, తెలుగు భాషల్లో పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్?లో రానున్న పాన్ వరల్డ్ చిత్రంలో కూడా ఆమె ఓ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే...

# నన్ను 'శివాజీ' అని పిలిస్తేనే ఆనందం: రజనీకాంత్



సూపర్‌స్టార్ రజనీకాంత్ తన స్నేహబంధం గురించి, తన అసలు పేరు గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఎంత బిజీగా ఉన్నప్పటికీ స్నేహితుల కోసం సమయం కేటాయిస్తానని, వారు తనను పాత పేరుతో పిలిచినప్పుడు ఎంతో ఆనందంగా ఉంటుందని తెలిపారు. కోయంబత్తూరులోని తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం (ఎచీూఖ) పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన వీడియో సందేశం ద్వారా మాట్లాడారు. ఎచీూఖ 1975-79 బ్యాచ్?కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం మంగళవారం వర్సిటీ క్యాంపస్?లోని అన్నా ఆడిటోరియంలో జరిగింది. సుమారు 45 ఏళ్ల తర్వాత జరిగిన ఈ కార్యక్రమానికి వంద మందికి పైగా పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రజనీకాంత్ హాజరు కాలేకపోయినా, ఒక ప్రత్యేక వీడియో సందేశాన్ని పంపారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ "నేను ఎంత బిజీగా ఉన్నా, ప్రతి ఆరు నెలలకు ఒకసారి బెంగళూరు వెళ్తాను. అక్కడ నాతో పాటు డ్రైవర్లుగా, కండక్టర్లుగా పనిచేసిన నా పాత స్నేహితులను కలుస్తాను. నా అసలు పేరు శివాజీని నేను దాదాపు మర్చిపోయాను. కానీ నా స్నేహితులు నన్ను ఆప్యాయంగా 'శివాజీ' అని పిలిచినప్పుడు కలిగే ఆనందం చెప్పలేనిది" అని అన్నారు. బంధువుల కంటే స్నేహితులను కలవడం మరింత ఆనందాన్ని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ విశ్వవిద్యాలయం నుంచి మాజీ డీజీపీ శైలేంద్ర బాబు, ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఇరై అన్బు వంటి ఎందరో గొప్ప వ్యక్తులు ఉన్నత స్థాయికి చేరుకోవడం గర్వంగా ఉందని ప్రశంసించారు.

# మమ్ముట్టి కొత్త చిత్రం... 'పాదయాత్ర'

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి తన తదుపరి సినిమా టైటిల్?ను శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. మలయాళ చిత్ర పరిశ్రమలో దిగ్గజ దర్శకుడిగా పేరున్న అదూర్ గోపాలకృష్ణన్?తో కలిసి ఆయన పని చేయనున్నారు. ఈ సినిమాకు 'పాదయాత్ర' అనే టైటిల్?ను ఖరారు చేశారు. సోషల్ మీడియా వేదికగా "నా తదుపరి చిత్రం ఛూఖుఝుఝుఖీఙ" అంటూ మమ్ముట్టి ఈ పోస్టర్?ను పంచుకున్నారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత మమ్ముట్టి, అదూర్ గోపాలకృష్ణన్ కాంబినేషన్?లో సినిమా వస్తుండటంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వీరిద్దరూ కలిసి పనిచేయడం ఇది నాలుగోసారి కావడం విశేషం. ఈ చిత్రంలో మమ్ముట్టితో పాటు ఇంద్రాన్స్, గ్రేస్ ఆంటోనీ, శ్రీష్మ చంద్రన్, జీనత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగం కావడంపై నటి గ్రేస్ ఆంటోనీ సంతోషం వ్యక్తం చేశారు. "జీవితం కొన్నిసార్లు పెద్ద ఆశ్చర్యాలను ఇస్తుంది. నా కల నిజమైంది. ఒక నటి ఇంతకంటే ఏం కోరుకుంటుంది?" అని ఆమె ఇన్?స్టాగ్రామ్?లో రాసుకొచ్చారు. మమ్ముట్టి సొంత బ్యానర్ మమ్ముట్టి కంపెనీ, దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిలింస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. కథ, స్క్రీన్?ప్లే, మాటలను కె.వి. మోహన్ కుమార్?తో కలిసి అదూర్ గోపాలకృష్ణన్ స్వయంగా అందించారు. షెహనాద్ జలాల్ సినిమాటోగ్రాఫర్?గా, ముజీబ్ మజీద్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ప్రవీణ్ ప్రభాకర్ ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు. ఇదిలావుండగా, మమ్ముట్టి నటిస్తున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ 'పేట్రియాట్' గురించి ఆసక్తికరమైన వార్త వినిపిస్తోంది. మోహన్ లాల్ కూడా నటిస్తున్న ఈ మల్టీస్టారర్ చిత్రం ఏప్రిల్ 23న ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉన్నట్లు మలయాళ ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.



TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339